నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 14-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 119 పేజీలు:6 వెల: రూ.1/-

భూ వివాదంలో అంబర్ పేట ఇన్స్పెక్టర్ సుధాకర్‌ను అరెస్ట్

హైదరాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భూ వివాదంలో అంబర్ పేట ఇన్స్పెక్టర్ సుధాకర్‌ను అరెస్ట్ అయ్యారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేరుతో ఎన్ఆర్ఐని మోసం చేశారనే ఆరోపణలతో ఆయనపై వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సస్పెండెడ్ ఆర్ఐతో కలిసి ల్యాండ్ సెటిల్‌మెంట్ చేసినట్లు తేలింది. మహేశ్వరంలో ల్యాండ్ ఇప్పిస్తానని నకిలీ ఎమ్మార్వోను సృష్టించి ఎన్ఆర్ఐ దగ్గర నుంచి సీఐ సుధాకర్ డబ్బులు కొట్టేశారు. పోలీసులు విచారణ జరిపి సుధాకర్‌ను అరెస్ట్ చేశారు.

తలాక్ బిదత్‌ను నిషేధించాలి :హైకోర్ట్ న్యాయవాది అనుప్రియ సేతి

హైదరాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ముస్లిం రక్షణ చట్టం ప్రకారం తలాక్ బిదత్ ను భారత ప్రభుత్వం నిషేధించినదని, ఆ ముడాచారం కొనసాగటం దురదృష్ట కరమని హైకోర్ట్ న్యాయవాది అనుప్రియ సేతి అన్నారు.నిజానికి తలాక్ అనేది కుటుంబ ఆందోళనకు సంబంధించిన కేసు అని పేర్కొన్నారు. తలాక్ బిదత్ మూలంగా అన్యాయానికి గురైన ఓ ముస్లిం మహిళా మహేరా ఫాతిమా విషయం లో ఆమె బాదితురాలు మహిళా మహేరా తో కలిసి మీడియా తో మాట్లాడారు. ముస్లిం రక్షణ చట్టం ప్రకారం తలాక్ బిదత్ నిషేధించబడిందని మాకు తెలుసు, కానీ ఒక వ్యక్తి తలాక్ ఇ హసన్ మరియు తలాక్ ఇ ఎహ్సాన్ అనే 2 సందర్భాలలో తలాక్ ఇవ్వబడుననని తెలిపారు. వ్యక్తి తలాక్ ఇ హసన్ ఇచ్చాడు కానీ విధానం ప్రకారం అతను తలాక్ ఇవ్వాలి.కాని మహేరా ఫాతిమా విష్యం లో అందుకు బిన్నంగా తలాక్ బిదత్ చట్టానికి వ్యతిరేకంగా ఆమె భర్త వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంలో మొదటి విధానం ఇద్దరు కుటుంబ సభ్యులు ఇరువైపులా కూర్చొని మధ్యవర్తిత్వం మరియు తలాక్‌లో మొదటి ఉచ్చారణ చేయడానికి మూడు మధ్యవర్తులు జరగాలని పేర్కొన్నారు.ఈ సందర్భంలో ఇది జరగలేదు మరియు రెండవది ఇద్దత్ కాలం, ఇది ముస్లిం చట్టంలో 28 రోజుల సైకిల్ వ్యవధిని అనుసరించలేదని తెలిపారు.తలాక్ ఇ హసన్ మరియు తలాక్ ఇ ఎహ్సాన్‌లలో స్త్రీ వ్యభిచారిణి అయితే, మద్యం సేవించడం లేదా స్త్రీ తన మతం మార్చుకున్నట్లయితే, మద్యపానం చేసిన అలాగే 5 నిమిషాల్లో వెంటనే మూడు ఉచ్చారణలను ఇరువైపులా కూర్చోబెట్టి తలాక్ బిదత్ ఇవ్వబడును .కాని సదరు వ్యక్తి మూడు సార్లు తలాక్ చెప్పి, సామానుతో ఉన్న రెండు బట్టలతో ఇంటి నుండి బయటకు పంపారు. ఈ కేసులో నా క్లయింట్‌ను మరియు వారు పిల్లల కేసులో శాశ్వత భరణం ప్రకారం పిల్లల పోషణలో రెండు వేలు నిర్ణయించారు . కేసు ఇప్పటికీ సిటీ సివిల్ కోర్టులో నడుస్తోందని నా క్లయింట్ కు సంపూర్ణ న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.విడాకులపై ఇంజక్షన్ పొందడం. ఇంజక్షన్ అంటే ఆపండి, సిటీ సివిల్ కోర్టులో కేసు ఇంకా నడుస్తోంది మరియు మేము కూడా ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నాము, మేము కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలు దాఖలు చేసాము, బలమైన సాక్ష్యాలు ఉన్నాయన్నారు.మధ్యవర్తిత్వం జరగలేదు, రాజీ జరగలేదు మరియు తలాక్ ఇవ్వడానికి ఎటువంటి సహేతుకమైన కారణం లేదు మరియు ఆమె విషయంలో ఒక చిన్న పసికందు ఉంది, ఆమె శిశువుకు ప్రాణం పోయడానికి ఆమె బిడ్డను రక్షించాలి కాబట్టి పుట్టిన ఏడు నెలలకే రెండు వేల రూపాయలలో శిశువు భవిష్యత్తును అండాకారం చేసారని పేర్కొన్నారు.ఆడవారి జీవితాలతో ఆడుకోవడం చాలా దురదృష్ట కారమని,సామాజిక సంస్థలు ఈ తలాక్ నిషేదానికి పోరాటం చేయవలసిన అవసరం ఏంతైనా ఉందన్నారు.

ఈనెల 28న తెలంగాణకు హైదరాబాద్

జనవరి (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈనెల 28న తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్‌షా రానున్నారు. తెలంగాణలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై అమిత్‌షా ఫోకస్ పెట్టారు. మొదట 34,600 బూత్ కమిటీల నియామకాలపై దృష్టి పెట్టనున్నారు. బీజేపీ అగ్రనేతల కనుసన్నల్లో ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహించనున్నారు. ఇప్పటికే గ్రౌండ్ వర్క్‌ను బీజేపీ అగ్రనేతలు ప్రారంభించారు. ఇతర పార్టీల నేతలతో నేరుగా బీజేపీ జాతీయ నేతలు టచ్‌లోకి వెళ్లారు. రానున్న 4 నెలల్లో తెలంగాణ బీజేపీలోకి భారీగా చేరికలు ఉండే అవకాశం ఉందని ఆ పార్టీ భేటీ కానున్నారు. ఈ నెలాఖరులో ఖమ్మంలో బీజేపీ నేతలు బహిరంగ సభలో పొంగులేటి కాషాయ కండువా కప్పుకోనున్నారు. ఖమ్మం సభకు అమిత్‌షాను ఆహ్వానించే అవకాశం ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు.

14న సమతా కేంద్రంలో గోదారంగనాధుల కల్యాణం?.

హైదరాబాద్, జనవరి 13:ముచ్చింతల్ – శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జియ్యర్ స్వామిజీ దివ్య మంగళ శాసనములతో ఈ నెల 14 వ తేదీ (శనివారం) సాయంకాలం ఐదు గంటల నుండి గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు? ముచ్చింతల్లోని సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం బయటి ప్రాంగణంలో నిర్వహించనున్నారు.. ప్రతి ఒక్కరూ దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నారు.. 108 దివ్య దేశముల దర్శనం కోసమే నియమములు వర్తిస్తాయని నిర్వహకులు పేర్కొన్నారు.. క . కళ్యాణ మహోత్సవంలో ఉదయదారులుగా పాల్గొనవచ్చు. నూతనముగా గోదా కృష్ణుల పెరుమాళ్లను పొందాలి అనుకునేవారికి అవకాశం కల్పించనున్నారు.. మరిన్ని వివరాలకు: 7382046888 నెంబర్ సెల్ లో సంప్రదించవచ్చు.

చరిత్రలో నేటినిజం



కం॥ కొల్లన పరవెంకట్రాయకి
కొల్లన తిప్పాటి నూనెన కాపుకగుచు తిలకే
భళ్లున పటుభాషపద్యముల
వెల్లువ యై దర్శమునగ - వి దితుండయ్యెన్ !!

(జనవరి 14 కే.బీ.తిలక్ జననం..)

-రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

సంస్కృతి, సంప్రదాయాలు గిరిజనులు కాపాడుకోవాలి : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి : గిరిజనుల చరిత్ర ఎంతో గొప్పదని, చరిత్రను, సంప్రదాయాలను కాపాడుకోవల్సిన బాధ్యత వారిపై ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం బంజారా ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. నీతి, నిజాయితీగా ఉండే గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణాన్ని చేపట్టాలని అందుకు అవసరమైన సహకారం అందిస్తానని వెల్లడించారు.

పాలకుర్తి లో గిరిజనుల పిల్లల కోసం హాస్టల్ కట్టిస్తానని తెలిపారు.సేవాలాల్ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించుకోవాలని సూచించారు. భాగవతం రాసిన బమ్మెర పోతన, రామాయణం రాసిన వాల్మీకి, మొదటి తెలుగు కవి పాల్కురికి సోమనాథుడు ఉన్న పాలకుర్తి చరిత్రను ప్రపంచానికి తెలియచేయాలని సూచించారు.

పోతనా విగ్రహం ఆవిష్కరణ.. నియోజకవర్గంలోని బమ్మెర గ్రామంలో బమ్మెర పోతనా విగ్రహాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆవిష్కరించారు. బమ్మెర క్షేత్రం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి కానుందని మంత్రి తెలిపారు పోతన కీర్తిని పదిమందికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎస్‌కు అభినందనలు తెలిపిన టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు

హైదరాబాద్, జనవరి 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన శాంతికుమారిని శుక్రవారం టీఎన్జీవోస్ కేంద్ర సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి సీఎస్ వారధిగా ఉంటూ తమ పదవీ కాలంలో విజయవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆమె సేవలు మరింతగా ఉపయోగపడతాయని ఆశిస్తూ అభినందనలు తెలియజేశారు.

సీఎస్‌ను కలిసిన వారిలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకాంటి ప్రతాప్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ముజీబ్, విక్రమ్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా, హైదరాబాద్ నగర సంఘాల నాయకులు, తదితరులు సీఎస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్న శాంతి కుమారిని ట్రెసా బృందం సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక తొలి మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ చరిత్రలో నిలుస్తారని పేర్కొంటూ ఆమెను అభినందించారు.

కేసీఆర్ కొత్తగూడెం జిల్లా పర్యటన విజయవంతం: మంత్రి పువ్వాడ

– భద్రాద్రి ఎప్పుడూ కేసీఆర్ వెంటే అని మరోమారు నిరూపితం అయ్యింది

– జిల్లా ప్రజల ఆదరణ, అభిమానం మరువలేనిది

– ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు

– రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన విజయవంతం కావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం గడ్డ ప్రజలు కేసీఆర్ కి మద్దతుగా నిలవడంలో ఎప్పుడూ ముందుంటామనే సంకేతాన్ని కల్పించినందుకు జిల్లా ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలు, అభిమానులు మరోమారు నిరూపితం చేశారని పేర్కొన్నారు.రైతులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్ వెంటే మేమంతా అని చాటి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి లాగే భారత దేశ బాగు కోసం కేసీఆర్ దేశ రాజకీయాలకు నాయకత్వం వహించాలని రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుకోవడం కేసీఆర్ సైనికుడిగా తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తగా నిలిచి కోట్ల గుండెలను కదిలించి ఉద్యమ కెరటంగా నిలిచిన ఘట్టాన్ని గుర్తు చేస్తూ.. దేశ రాజకీయాలకు జిల్లా ప్రజల మద్దతును కోరడం, ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవ్వడం ఎంతో శుభపరిణామం అన్నారు.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారు ఎవరెన్ని చెప్పినా.. అభివృద్ధి వెంటే మేము అని చేతులు కలిపి కేసీఆర్ గారి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు మంత్రి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అట్లాగే సీఎం పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, వలువురు ప్రజాప్రతినిధులకు, టీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్లమ్మ తల్లికి సీసీ కెమెరాలు సమర్పించిన ఎంపిటిసి

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలంరుద్రవరం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గ్రామ ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణ స్వామి గౌడ్ తన సొంత డబ్బులతో సీసీ కెమెరాలు గౌడ సంఘం అధ్యక్షులు అందజేశారు.

శుక్రవారం ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సిసి కెమెరాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటిసి కి గౌడ సంఘం నాయకులు, కుల బాంధవులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇక్కడ కోడి పందేలు స్పెషల్.. ఏ గ్రేడ్ పాస్ రూ.60 వేలు!?

గన్నవరం జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రుల అతిపెద్ద పండుగ సంక్రాంతికి ఇక తెర లేస్తోంది. పండుగ మూడు రోజులు 14న భోగి 15న సంక్రాంతి 16న కనుమ సందర్భంగా ఈ మూడు రోజుల భారీ ఎత్తున కోడి పందేలు గుండాటలు నిర్వహించడానికి అప్పుడే ఏర్పాట్లు సిద్ధమైపోయాయని అంటున్నారు. ఓవైపు పోలీసులు మరోవైపు రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా నిర్వాహకులు మాత్రం కోడి పందేలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసేశారని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ముఖ్యంగా కృష్ణ జిల్లా గన్నవరం నియోజకవర్గం కోడి పందేలుకు పెద్ద ఎత్తున సిద్ధమైందని చెబుతున్నారు. గన్నవరం నియోజక వర్గం పరిధిలోకి వచ్చే అంపాపురం హనుమాన్ జంక్షన్ ఉంగుటూరు బాపులపాడు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే వందలాది ఎకరాల్లో కోడి పందేల నిర్వహణకు బరులు సిద్ధమై పోయాయని పేర్కొంటున్నారు.అధికార పార్టీ వైసీపీకి చెందిన కీలక నేతల కనుసన్నల్లో హనుమాన్ జంక్షన్ లో బరులు రెడీ అయ్యాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కొక్క బరికి రెండు ఎకరాలు చొప్పున కేటాయించారని చెబుతున్నారు. ఇప్పటికే పందేలకు హాజరయ్యేవారికి టెక్నాల జీని ఉపయోగించుకుని సోషల్ మీడియా ద్వారా వాట్సాప్ టెలిగ్రామ్ల ద్వారా సమాచారం చేరవేశారని అంటున్నారు.మరోవైపు పోటీలకు హాజరవుతున్న వారిని వీవీఐపీలు వీఐపీలు ఇలా రకరకాలుగా విభజించి పాసులు ఇస్తున్నారని చెబుతున్నారు. ఇందులోనూ వైఐపీ ఏ గ్రేడ్ వీఐపీ బీ గ్రేడ్ వీఐపీ అంటూ విభజిస్తున్నారని తెలుస్తోంది. ఏ గ్రేడ్ పాస్ కావాలంటే రూ.60 వేలు చెల్లించాల్సిందేనని పేర్కొంటున్నారు. గ్రేడ్ బి పాస్ కావాలంటే రూ.40 వేలు వీఐపీ గ్రేడ్ పాస్ కావాలంటే రూ.25 వేలు చెల్లించాలని చెబుతున్నారు.అలాగే కోడిపందేల్లో ప్రధాన బరిలో రూ.5 లక్షలలోపు వరకు పెద్దబరి మరొక బరిలో రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వేరొక బరి ఉన్నాయి. అదే విధంగా రూ.లక్షలోపు పందేలు కాసే వారికి నాలుగు చిన్న బరులు కూడా సిద్ధం చేశారని టాక్.ఇక పేకాట ఆడే వారి నుంచి ఎంట్రీ ఫీజు కట్టించుకుని వారి చేతికి ట్యాగ్ వేస్తారని తెలుస్తోంది. ట్యాగ్ ఉంటేనే లోపలికి అనుమతి ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు కోడిపందేలకు భారీగా హాజరయ్యేవారిని నియంత్రించేందుకు హైదరాబాద్ నుంచి 150 మందికపైగా బౌన్సర్లను కూడా ప్రత్యేకంగా తీసుకువచ్చారని టాక్ నడుస్తోంది. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక కేరళ తమిళనాడు తెలంగాణా తదితర రాష్ట్రాల నుంచి వచ్చే పందెపురాయుళ్ల కోసం విజయవాడ నుండి హనుమాన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లోని హోటళ్లలో ఇప్పటికే 1500 గదులను బుక్ చేశారని మీడియా కథనాలు తెలుపుతున్నాయి. ఇందులో భాగంగా ఏసీ నాన్ ఏసీ రూమ్లను ముందే రిజర్వు చేశారని టాక్.పండుగ మూడు రోజులు నిర్వహించే కోడి పందేల ద్వారా కోట్లాది రూపాయలు చేతులు మారతాయని అంటున్నారు. ఈ క్రమంలో పండుగకు రెండు రోజుల ముందుగానే పందెం పుంజులను పామాయిల్ తోటల్లోకి తరలించారు. పాసులు తీసుకున్నవారికి అన్ని సదుపాయాలు అందిస్తారని తెలుస్తోంది. ఏసీ హాళ్లలో మంచి రుచికరమైన చికెన్ మటన్ బిర్యానీలు అల్పాహారం కింద 15 రకాల టిఫెన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక భోజనాలకు సైతం ప్రత్యేక మెనూ ఉందని.. వెజ్ నాన్ వెజ్ ఇలా అన్ని వంటకాలు ఉంటాయని అంటున్నారు.

రూట్ మ్యాప్ పోలీస్ బందోబస్ ఏర్పాట్లు

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్రావు ఈనెల 18న జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ వీ. రంగనాథ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులతో కలసి రూట్ మ్యాప్, పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల సమీక్ష జరిపారు. ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ అంతరాయం కాకుండా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

హైదరాబాద్, జనవరి 13:బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, ఇతర నాయకులు రావెల కిశోర్ బాబు, పార్థసారథి కలిశారు. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ కూడా పాల్గొన్నారు.

ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను సీఎం కేసీఆర్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ రెండు, మూడుసార్లు సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ నెల 18న ఖమ్మంలో జరగబోయే బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఏపీ నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలివచ్చే అవకాశం ఉంది.

విద్యాశాఖలోనే ఎక్కువ ఉద్యోగాల భర్తీలు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, జనవరి 13: తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో ఎక్కువగా విద్యాశాఖలోనే ఉన్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. శుక్రవారం మన్నెగూడలో టీఎస్ యూటీఎఫ్ 5 వ రాష్ట్ర స్థాయి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో నోటిఫికేషన్లను జారీచేసిందని తెలిపారు. పాఠశాల విద్యలో ఖాళీల భర్తీ కూడా చేపడతామన్నారు.

కరోనా వల్ల విద్యా వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొన్నదని వివరించారు. ఆ సమయంలో డిజిటల్ విద్యా బోధనకు ఉపాధ్యాయులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సమాజం లో మార్పు తెచ్చే శక్తి కేవలం ఒక ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అనేక సమయాల్లో ప్రొఫెసర్ నాగేశ్వర్,చుక్క రామయ్య సూచనలు సలహాలు తీసుకొని ముందుకు వెళ్లామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

క్రమశిక్షణ గల సంఘంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల కోసం పనిచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వ విప్ శైలజ టీచర్, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి ,ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ,డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి , టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ,ప్రధాన కార్యదర్శి చావ రవి గారు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేషనల్ పోలీస్ అకాడమీలో దొంగతనం.. 7 కంప్యూటర్లు మాయం

హైదరాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాజేంద్రనగర్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీ లో దొంగతనం జరిగింది. కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఐపీఎస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అకాడమీలో ఉన్న కంప్యూటర్లు మాయమయ్యాయి. భద్రతా బలగాల కళ్లు గప్పి కేటుగాడు చాకచక్యంగా 7 కంప్యూటర్లు (7 మాయం చేశాడు

. కంప్యూటర్లు మాయం అయిన విషయాన్ని గమనించిన అధికారులు.. ఇది ఇంటి దొంగ పనేనని భావించారు. సీసీటీవీ కెమెరాలను అధికారులు పరిశీలించారు. దొంగతనం దృశ్యాలు ఫుటేజ్‌లో రికార్డు అయ్యాయి. అకాడమీలో ఐటి సెక్షన్‌లో పని చేస్తున్న చంద్రశేఖర్‌గా గుర్తించారు. దీంతో ఎన్‌పీఏ (ఔఖం) అధికారులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

బడ్జెట్‌కు ముందు ఆర్థికవేత్తలు, నిపుణులతో కీలక భేటీ

న్యూఢిల్లీ, జనవరి 13: 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. బడ్జెట్‌కు ముందు ఆర్థికవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో ప్రధాని నరేంద్ర మోదీ సంప్రదింపులు జరపనున్నారు. ప్రముఖ వ్యవసాయ నిపుణులు అశోక్ గులాటి, ఐఐఎం ప్రొఫెసర్ సంకేత్ మహాపాత్ర, అసిమా గోయల్, సుర్జిత్ భల్లా వంటి ప్రముఖులతో ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు, వేగవంతమైన వృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రధాని చర్చించనున్నారు.

ఆర్థిక మందగమనం నెలకొనడంతో పాటు ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభ భయాలు వెంటాడుతున్న క్రమంలో నిపుణులతో ప్రధాని భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆర్థిక వృద్ధి అంచనాలు సైతం ఏడు శాతం దిగువకు పడిపోయిన నేపథ్యంలో వృద్ధిని గాడిన పెట్టే దిశగా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దిశగా నిపుణులతో కేంద్రం సంప్రదింపులు జరపనుంది.

2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు బడ్జెట్ 2023 చివరిది కావడంతో ఈ బడ్జెట్ రూపురేఖలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సాగు రంగానికి ఎలాంటి సాయం చేస్తారని రైతన్నలు ఆశగా ఎదురుచూస్తుండటంతో పాటు వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంచాలని వేతన జీవులు కోరుతున్నారు.

సామాన్యుడికి ఊరటనిచ్చే దిశగా కేంద్ర బడ్జెట్ ఉండాలని ధరల పోటుతో కుదేలవుతున్న సగటు జీవి కోరుతున్నాడు.కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణం

(ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన "భారతంలో రోడ్డు ప్రమాదాలు-2021" నివేదిక ఆధారంగా)

ప్రపంచ దేశాల్లో అత్యధిక రోడ్డు రద్దీ ఉన్నదేశాల జాబితాలో భారతం ముందున్నది. ఇండియాలో ఆటోమోటివ్ పరిశ్రమ దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతున్నది. ఎటు చూసినా వాహనాల చేంతాడంత క్యూలు కనిపిస్తున్నాయి. ఒక్క 2021లోనే దేశవ్యాప్తంగా 3 మిలియన్ల కార్ల రిజిస్ట్రేషన్లు జరిగాయంటే రహదారుల్లో వాహన శ్రేణులు చీమల దండులా నెమ్మదిగా కదులుతూ, పలు ప్రమాదాలకు నెలవులుగా మారుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. దక్షిణ ఆసియా దేశాల ఆటోమేటివ్ పరిశ్రమ ప్రపంచంలో 4న అతి పెద్ద కేంద్రంగా నిలుస్తున్నది. భారతదేశంలో 5 మిలియన్ కిమీ రోడ్లు విస్తరించి 90 శాతం ప్రజారవాణా, 65 శాతం సరుకుల రవాణాకు కారణం అవుతున్నది. నవయుగంలో దినదినం కార్లు, వాహనాల సంఖ్య పలు రెట్లు పెరగడం, ఇరుకైన రోడ్లు ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహన చోదకుల తొందరపాటు, రద్దీ క్రమబద్ధీకరణకు సరిపోయే పోలీస్ యంత్రాంగం లేకపోవడం లాంటి పలు కారణాలతో భయంకర రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. ఈ విషయాలను సవివరంగా, విశ్లేషణాత్మకంగా కేంద్ర ప్రభుత్వ తాజా నివేదిక బహిర్గతపరుస్తున్నది. ఇటీవలే ఇండియా టీమ్ క్రికెటర్ రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారిన పడిన నేపథ్యంలో ప్రస్తుత 'భారత్‌లో రోడ్డు ప్రమాదాలు-2021' నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది.

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు:

ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ విడుదల చేసిన 'భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు-2021 (రోడ్ ఆక్సిడెంట్స్ ఇన్ ఇండియా-2021)' నివేదిక పలు ఆసక్తికర, ప్రమాదకర విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 2021లో 4,12,432 రోడ్డు ప్రమాదాలు జరిగాయని(నెలకు 34,369, రోజుకు 1,130), వీటిలో 1,53,972 మంది మరణించగా (రోజుకు 426 మరణాలు లేదా గంటకు 18 మరణాలు) 3,84,448 మంది గాయపడ్డట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదాల్లో జాతీయ రహదారుల్లో 1,28,825 (31.2 శాతం) జరిగినట్లు, రాష్ట్ర రహదారుల్లో 92,382 (23.4 శాతం) ప్రమాదాలు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదాల్లో అత్యధికంగా మానవ తప్పిదాలు, రోడ్డు దుస్థితులు, వాహన కండీషన్ కారణాలు పేర్కొనబడినవి. మితిమీరిన వాహన వేగాలే ప్రమాదాలకు ప్రధాన కారణమని, దీని వల్ల 55.9 శాతం మరణాలు, ప్రమాదకర నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల 27.5 శాతం, ప్రతికూల వాతావరణం వల్ల 3.5 శాతం, ఆల్కహాల్/డ్రగ్స్ వల్ల 1.9 శాతం, ఇంజన్ విఫలం కావడం వల్ల 1.3 శాతం, ఇతర కారణాల వల్ల 9.9 శాతం మరణాలు నమోదైయ్యాయి. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల 5.2 శాతం ప్రమాద మరణాలు నమోదు అయ్యాయి. 2021లో అత్యంత ప్రమాదకర ప్రమాదాలు 1,53,972 జరిగినట్లు (2020లో 1,31,714) పేర్కొనబడింది. భయంకర రోడ్డు ప్రమాదాల్లో జాతీయ రహదారుల్లో 35.8 శాతం, రాష్ట్ర హైవేల్లో 24.6 శాతం, ఇతర రోడ్లపై 39.6 శాతం నమోదు కావడం గమనించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వరిలో 67.6 శాతం మంది వయస్సు 18-45 ఏండ్లు ఉండగా, 18-60 ఏండ్ల లోపు వారు 84.5 శాతం ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల ప్రమాదాలు 31 శాతం నమోదు అయ్యాయి. అత్యధిక రోడ్డు ప్రమాదాలు తమిళనాడులో నమోదుకాగా, యూపీలో అత్యధికంగా మరణాలు జరిగాయి. మొత్తం ప్రమాదాల్లో 69 శాతం మరణాలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగినట్లు గమనించారు. 2021లో తమిళనాడులో అత్యధికంగా 55,682 రోడ్డు ప్రమాదాలు (5,360 మరణాలు) జరుగగా ఆంధ్రలో 21,556 ప్రమాదాలు (8,186 మరణాలు), తెలంగాణలో 21,315 ప్రమాదాలు (7,557 మరణాలు) నమోదు అయ్యాయి.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ అనంతలోకాలకు..!

2021 రోడ్డు ప్రమాదాలతో పోల్చితే కరోనా విపత్తు లాక్‌డౌన్లు, క్వారంటైన్ నియమాల కారణంగా 2020లో ప్రమాదాలు (3.54 లక్షల ప్రమాదాలు, 1.33 లక్షల మరణాలు) తక్కువగా జరిగినట్లు విశ్లేషించారు. 2019తో (4.37 లక్షల ప్రమాదాలు, 1.54 మరణాలు) పోల్చితే 2021లో 8.1 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గడం, 14.8 శాతం గాయపడిన వారు తగ్గడం జరిగినప్పటికీ తీవ్రంగా గాయపడిన వారు 1.9 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జనవరి-2021 మాసంలో (40,235 ప్రమాదాలు) జరిగినట్లు అర్థం అవుతున్నది. సాయంత్రం 6:00 - 9:00 గంటల మధ్య 19.9 శాతం, సాయంత్రం 3:00 - 6:00 మధ్య 17.6 శాతం ప్రమాదాలు అయినట్లు తెలుస్తున్నది. 2021 వివరాల ప్రకారం ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 44.5 శాతం మరణాలు, కార్లలో 15.1 శాతం, పాదచారుల్లో 12.2 శాతం, ట్రక్కుల వల్ల 9.4 శాతం, ఆటోల వల్ల 4.9 శాతం, బస్సుల వల్ల 3.0 శాతం మరణాలు నమోదు అయ్యాయి. సెల్‌ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం కారణంగా 1,997 రోడ్డు ప్రమాదాలు జరుగగా, 1,040 మరణాలు నమోదు కావడం దురదృష్టకరం. మ్యాన్ హోల్స్ కారణంగా 3,625 ప్రమాదాలు, 1,481 మరణాలు జరిగినట్లు తెలుస్తున్నది. సిగ్నల్ జంప్ వల్ల 555 ప్రమాదాలు, 222 మరణాలు నమోదు అయ్యాయి.

రోడ్డు ప్రమాదాల కట్టడి చర్యలు:

రోడ్డు ప్రమాదాల కట్టడికి బహుముఖీన కార్యాచరణ రూపొందిందని మంత్రిత్వశాఖ అమలు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. రోడ్డు భద్రత పట్ల అవగాహనలు, రోడ్లు/వాహనాలను బాగుచేయడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు వేయడం లేదా రోడ్డు భద్రత చట్టాలను అమలు చేయడం, ప్రమాదం జరిగినపుడు అత్యవసర సేవలు అందుబాటులో ఉంచడం లాంటి చర్యలను చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలుస్తున్నది. అతి వేగంతో వాహనాలను నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మూల మలుపుల్లో అజాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలను పాటించక పోవడం వంటి కారణాలు రోడ్డు ప్రమాదాలకు, మరణాలకు కారణమని తెలుసుకొని వాహన, రోడ్డు వినియోగదారులు తగు భద్రతా నియమాలను పాటించాలని కోరుకుందాం. ప్రమోదకర ప్రయాణాలకు జాగ్రత్తలే రక్షణ కవచమని, నిర్లక్ష్యంతో నిండు జీవితాలను బలి తీసుకోవద్దని, వేగం కన్న ప్రాణం మిన్నయని నమ్ముదాం, రోడ్డు ప్రమాదాలు లేని భారతాన్ని నిర్మిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కర్ణాటకలోని హుబ్బల్లిలో 26వ జాతీయ యువజనోత్సవాలకు ప్రధానమంత్రి శ్రీకారం

న్యూఢిల్లీ, జనవరి 13:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కర్ణాటకలోని హుబ్బల్లిలో ఇవాళ 26వ జాతీయ యువజన ఉత్సవాలను ప్రారంభించారు. స్వామి వివేకానంద ఆశయాలు, ప్రబోధాలు, సేవలను గౌరవిస్తూ ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా ఈసారి "వికసిత యువతరం - వికసిత భారతం" ఇతివృత్తంగా వేడుకలను నిర్వహించారు. దేశంలోని అన్ని ప్రాంతాల విభిన్న సంస్కృతులను ఒకే వేదికపైకి తెచ్చే ఈ వేడుకలు అందరిలోనూ 'ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' స్ఫూర్తిని నింపుతాయి.

ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ- కర్ణాటకలోని హుబ్బల్లి ప్రాంతం తనదైన సంస్కృతి-సంప్రదాయాలు, విజ్ఞానానికి ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇక్కడ మహానుభావులెందరో జ్ఞానపీఠ్ పురస్కారం అందుకున్నారని పేర్కొన్నారు. పండిట్ కుమార్ గంధర్వ్, పండిట్ బన్వరాజ్ రాజ్‌గురు, పండిట్ మల్లికార్జున్ మన్సూర్, భారతరత్న శ్రీ భీమ్‌సేన్ జోషి, పండిత గంగూబాయి హంగల్ వంటి ఎందరో గొప్ప సంగీత విద్వాంసులు ఈ గడ్డపై జన్మించారంటూ వారందరికీ నివాళి అర్పించారు.

ప్రస్తుత జాతీయ యువజన దినోత్సవం-2023, స్వాతంత్ర్య అమృత మహోత్సవం ఏకకాలంలో జరుగుతుండటం ఈ ఏడాది ప్రత్యేకతలని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ''లేవండి.. మేల్కొనండి.. లక్ష్యం చేరేదాకా ఆగకండి" అన్న స్వామి వివేకానంద ప్రబోధాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఇది భారత యువతరానికి జీవన మంత్రమని, ప్రస్తుత అమృత కాలంలో దేశం ముందంజ దిశగా మన కర్తవ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు వాటిని అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కృషిలో స్వామి వివేకానంద ప్రబోధాలు యువతరానికి స్ఫూర్తినిస్తాయని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. "ఈ ప్రత్యేక సందర్భంలో స్వామి వివేకానంద పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కన్నుమూసిన శ్రీ సిద్ధేశ్వర స్వామికి కూడా ప్రధాని నివాళి అర్పించారు.

కర్ణాటక గడ్డతో స్వామి వివేకానందకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని శ్రీ మోదీ చెప్పారు. స్వామీజీ చాలాసార్లు కర్ణాటకను సందర్శించారని, ఆయన షికాగో పర్యటనకు సహకరించిన ముఖ్యమైన వ్యక్తులలో మైసూరు మహారాజా ఒకరని గుర్తుచేశారు. "స్వామీజీ భారత పర్యటన దేశ చైతన్యం, ఐక్యతలకు నిదర్శనం.. ఒకే భారతం-శ్రేష్ఠ భారతం స్ఫూర్తికి ఇదొక శాశ్వత నిదర్శనం'' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ- "పొంగులు వారే యువశక్తితోనే దేశాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తు సాధ్యం'' అని ప్రధానమంత్రి గుర్తుచేశారు. దేశం పట్ల తమ కర్తవ్యానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి, అతి చిన్న వయసులోనే అసాధారణ విజయాలు సాధించిన ఎందరో వ్యక్తులను కర్ణాటక గడ్డ భారతదేశానికి బహుమతిగా ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన కిత్తూరు మహారాణి చెన్నమ్మ, సంగొల్లి రాయన్నల ధైర్యసాహసాలను ప్రధాని ప్రస్తుతించారు. అలాగే 14 ఏళ్ల చిరుప్రాయంలోనే దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన నారాయణ మహాదేవ్ దోని గురించి ప్రస్తావించారు. సియాచిన్‌లో రక్తాన్ని గడ్డకట్టించే మైనస్ 55 డిగ్రీల సెల్సియస్ శీతల పరిస్థితుల నుంచి బతికి బయటపడ్డ లాన్స్ నాయక్ హనుమంతప్ప కొప్పాడ్ దృఢదీక్షను కూడా ప్రధాని గుర్తుచేశారు. దేశం యువత బహుముఖ ప్రతిభను వివరిస్తూ భారత యువశక్తి ప్రతి రంగంలోనూ కొత్త పుంతలు తొక్కుతున్నదని ప్రధాని ప్రశంసించారు.

కాలానుగుణంగా మారుతున్న జాతీయ లక్ష్యాల స్వభావాన్ని ఈ సందర్భంగా ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఈ 21వ శతాబ్దం మనకెంతో కీలకమైదని, నేడు భారత్ భారీ యువ జనాభాతో యువ దేశంగా పరిగణనలో ఉందని పేర్కొన్నారు. ''భారత ప్రగతి ప్రయాణానికి యువతరమే చోదక శక్తి" అని ప్రధాని స్పష్టం చేశారు. "దేశ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా ముఖ్యమైనవి. యువశక్తి ఆశలు, ఆకాంక్షలే దేశానికి దిశను, గమ్యాన్ని నిర్ణయిస్తాయి. దేశానికి మార్గదర్శనం చేయగల యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలంటే మన ఆలోచనలలో, మన ప్రయత్నాల్లో మనం యవ్వనంగా ఉండాలి! యవ్వనంగా ఉండటమంటే మన కృషి చైతన్యవంతంగా ఉండాలి? యవ్వనంగా ఉండటమంటే మనకు విశాల దృక్పథం ఉండాలి.. యవ్వనంగా ఉండటమంటే ఆచరణాత్మకంగా ఉండటమే!" అని ప్రధాని విశదీకరించారు. ప్రపంచం పరిష్కారాల కోసం మనవైపు చూస్తున్నదంటే- మన 'అమృత' తరం అంకితభావమే అందుకు కారణమని ఆయన వ్యాఖ్యానించారు.

భారత్ నేడు ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది? "ఈ జాబితాలో మన దేశాన్ని 3వ స్థానానికి చేర్చడమే ఇప్పుడు మన లక్ష్యం" అని ప్రధాని అన్నారు. వ్యవసాయ, క్రీడా రంగాలలో అందివస్తున్న అవకాశాల గురించి పునరుద్ఘాటిస్తూ- ఈ విప్లవానికి దోహదం చేసింది యువశక్తేనని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దేశ చరిత్రలో ప్రస్తుత కాలం ప్రాముఖ్యాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు. ఈ మేరకు ఆర్థిక, విద్యా, క్రీడలు, అంకుర సంస్థల రంగాల్లో బలమైన పునాదులు పడుతున్నాయని తెలిపారు. "మీ టేకాఫ్ కోసం రన్‌వే సిద్ధంగా ఉంది! ఇవాళ భారత్‌పైనా, దేశ యువతరం మీద ప్రపంచం ఎంతో ఆశాభావంతో ఉంది. ఇదంతా మీ వల్లనే? మీ కోసమే! ఈ శతాబ్దం భారతదేశానికి చెందినదని నేడు ప్రపంచమంతా అంటోంది.. అవును- ఇది చరిత్రాత్మక సమయం- ఆశావాదం, అవకాశాలు కలగలసినప్పుడు ఇది మీ శతాబ్దం.. భారత యువతరం శతాబ్దమే!" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ శక్తిసామర్థ్యాలను సజీవంగా ఉంచడంలో మహిళా శక్తి పాత్ర కీలకమని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఈ మేరకు సాయుధ దళాలు, అంతరిక్షం-అంతరిక్ష సాంకేతికత, క్రీడలలో మహిళలు విశేషంగా రాణిస్తుండటాన్ని ఉదాహరించారు.

ఈ 21వ శతాబ్దాన్ని భారత శతాబ్దంగా రూపొందించడంలో భవిష్యత్ దృక్పథం, విధానాల ప్రాముఖ్యాన్ని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. "యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి మనం సానుకూల ఆవిష్కరణలు తేవాలి? అలాగే అగ్ర దేశాలకన్నా ముందంజలో ఉండటం కూడా అత్యవసరం" అని ఆయన అన్నారు. అత్యాధునిక రంగాల గురించి ప్రస్తావిస్తూ, ఈనాడు ఊహలకైనా అందని వివధ రకాల ఉద్యోగాలు భవిష్యత్తులో మన యువతకు ప్రధాన ఉపాధి కారకాలు కాగలవని ప్రధాని పేర్కొన్నారు. అందువల్ల మన యువత భవిష్యత్ నైపుణ్య సముపార్జనకు సిద్ధం కావాల్సిన తరుణం ఆసన్నమైందని అప్రమత్తం చేశారు. కొత్త విద్యా విధానంతో అందివస్తున్న ఆచరణాత్మక, భవిష్యత్ దార్శనిక విద్యా వ్యవస్థ గురించి ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. శరవేగంగా మారుతున్న నేటి ప్రపంచంలో స్వామి వివేకానంద ప్రబోధించిన "సంస్థాపన-ఆవిష్కరణ" జంట సందేశం ప్రతి యువకుడి జీవితంలో ఒక భాగం కావాలని ప్రధాని నొక్కివెప్పారు. మన ఆలోచనను విస్తరింపజేసుకుంటూ జట్టు స్ఫూర్తితో శ్రమిస్తేనే ఒక సంస్థ రూపొందుతుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. అదేవిధంగా నేటి యువతరంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విజయాన్ని జట్టు విజయంగా మార్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. "వికసిత భారతాన్ని 'టీమ్ ఇండియా'గా ముందుకు తీసుకెళ్లేది ఈ జట్టు స్ఫూర్తే"నని ప్రధానమంత్రి అన్నారు.

ఆవిష్కరణలపై స్వామి వివేకానంద దార్శనికతను ప్రస్తావిస్తూ- ప్రతి పనిలోనూ మనం 'అపహాస్యం, అసహనం, అంగీకారం' అనే మూడు దశలను అధిగమించాల్సి ఉంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు. 'డిజిటల్ చెల్లింపులు, స్వచ్ఛ భారత్ అభియాన్, జన్‌ధన్ యోజన, స్వదేశీ కోవిడ్ టీకాలు' ఇందుకు నిదర్శనమని ఆయన ఉదాహరించారు. వీటిని ప్రవేశపెట్టిన తొలినాళ్లలో అపహాస్యం చేశారని గుర్తుచేశారు. ఇవాళ డిజిటల్ చెల్లింపులలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. అలాగే జన్‌ధన్ ఖాతాలు మన ఆర్థిక వ్యవస్థకు ఎనలేని శక్తిగా మారాయని తెలిపారు. టీకాల రంగంలో భారత్ సాధించిన విజయం ప్రపంచవ్యాప్త చర్చనీయాంశమైందని పేర్కొన్నారు. "మీరు ఏదైనా కొత్త ఆలోచనను పంచుకుంటే- మీకు అపహాస్యం ఎదురుకావచ్చు.. వ్యతిరేకత వ్యక్తం కావచ్చు? కానీ, మీ ఆలోచనపై మీకు దృఢ విశ్వాసం ఉంటే దానికి కట్టుబడండి? దానిపై నమ్మకం ఉంచండి" అని ప్రధాన మంత్రి యువతకు పిలుపునిచ్చారు.

యువతరం సాహచర్యంలో దేశవ్యాప్తంగా అనేక కొత్త ప్రయత్నాలు, ప్రయోగాలు చోటు చేసుకుంటున్నాయని ప్రధానమంత్రి తెలిపారు. స్పర్థాత్మక, సహకారాత్మక సమాఖ్య తత్వాల సారూప్యాన్ని వివరిస్తూ- జాతీయ యువజనోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లో దేశంలోని పలు రాష్ట్రాల యువత పాల్గొంటున్నారని ప్రధాని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఎవరు గెలిచినా.. అది భారతదేశ విజయమేనని వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఇక్కడి పోటీల్లో యువత పరస్పరం పోటీపడడమే కాకుండా భవిష్యత్తు విషయంలో సహకరించుకోవాలని సూచించారు. ఈ స్పర్థ, సహకారాల స్ఫూర్తిని ముందుకు తెచ్చి, మన విజయాన్ని దేశానికి విజయంగా మలచాలనే ఆలోచనను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. చివరగా "వికసిత భారతం.. సాధికార భారతం నేడు జాతి లక్ష్యం కావాలి" అని ప్రబోధిస్తూ- అభివృద్ధి చెందిన భారతదేశ స్వప్నం సాకారమయ్యేదాకా నిర్విరామంగా శ్రమించాలని స్పష్టం చేశారు. దేశంలోని యువతరమంతా దీన్ని తమ సొంత కలగా పరిగణించి, దేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకోగలరన్న విశ్వాసం తనకుందంటూ ప్రధాని తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక గవర్నర్ శ్రీ థావర్ చంద్ గెహ్లోత్, ముఖ్యమంత్రి శ్రీ బస్వరాజ్ బొమ్మై, కేంద్ర మంత్రులు శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, శ్రీ నిసిత్ ప్రామాణిక్, కర్ణాటక రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన మన యువతకు గుర్తింపు ఇవ్వడంతోపాటు దేశ నిర్మాణంవైపు వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జాతీయ యువజనోత్సవాలు నిర్వహించబడతాయి. దేశంలోని అన్ని ప్రాంతాల విభిన్న సంస్కృతులను ఒకే వేదికలు ఒకే వేదికపైకి తెచ్చి, 'ఒకే భారతం - శ్రేష్ఠ భారతం' ఐక్యతా స్ఫూర్తిని యువతలో నింపుతాయి. ఈ మేరకు జనవరి 12 నుంచి 16వరకు 'వికసిత యువతరం - వికసిత భారతం' ఇతివృత్తంగా ఈ ఉత్సవాలు కర్ణాటకలోని హుబ్బల్లి-ధార్వాడ్‌లో నిర్వహించబడుతున్నాయి.

యువతరం సమ్మేళనానికి ఈ ఉత్సవాలు వేదికగా నిలుస్తాయి. ఈ మేరకు 'జి-20' సంబంధిత 'వై-20' (యువతరం-20) కార్యక్రమాలలో భాగంగా ''ఉపాధి, పరిశ్రమ, ఆవిష్కరణలు, 21వ శతాబ్దపు నైపుణ్యాలు; వాతావరణ మార్పు-విపత్తు ముప్పు తగ్గింపు; శాంతి-నయోధ్యలకు కృషి; ప్రజాస్వామ్యం, పాలనలో యువత భాగస్వామ్యం-భవిష్యత్తు; ఆరోగ్యం-శ్రేయస్సు'' అనే ఐదు ఇతివృత్తాలపై చర్చాగోష్ఠులు జరుగుతాయి. ఈ సమ్మేళనంలో 60 మందికిపైగా ప్రముఖ నిపుణులు పాల్గొంటారు. దీంతోపాటు అనేక పోటీలు, పోటీయేతర కార్యక్రమాలుంటాయి? ముఖ్యంగా స్థానిక సంస్కృతి-సంప్రదాయాలకు ప్రోత్సాహం ప్రధానంగా జానపద సంగీత-నృత్య పోటీలు నిర్వహిస్తారు. పోటీయేతర కార్యక్రమం కింద నిర్వహించే 'యోగధాన్'లో దాదాపు 10 లక్షల మందితో యోగాభ్యాస ప్రదర్శన లక్ష్యంగా ఉంది. మరోవైపు జాతీయ స్థాయిగల నిపుణులతో 8 స్వదేశీ క్రీడలు, యుద్ధ కళల ప్రదర్శన కూడా ఉంటుంది. ఇతర ఆకర్షణలలో ఆహారోత్సవం, యువ చిత్రకారుల శిబిరం, సాహస క్రీడలు-కార్యకలాపాలు, ప్రత్యేక కార్యక్రమంగా 'మీ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ గురించి తెలుసుకోండి' తదితరాలు నిర్వహిస్తారు.

దేశవ్యాప్తంగా 651 జిల్లాల్లో జనౌషధి కేంద్రాలను తెరిచేందుకు అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 13:నాణ్యమైన జెనరిక్ ఔషధాలను సరసమైన ధరల్లో అందరికీ అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన (పిఎంబిజెపి)ని రసాయనాలు ఉ ఫర్టిలైజర్ల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఫార్మస్యూటికల్స్ విభాగం ప్రారంభించింది. ఈ పథకం కింద, మొత్తం 9000 జన ఔషధీ కేంద్రాలు ఇప్పటికే దేశవ్యాప్తంగా క్రియాత్మకంగా పని చేస్తున్నాయి. ప్రభుత్వం 2024 మార్చి నాటికి 10,000 జన ఔషధి కేంద్రాలను పెంచాలని లక్ష్యంగా పెట్టింది. పిఎంబిజెపి ఉత్పత్తి గంపలో అన్ని ప్రధాన చికిత్సా సమూహాలను కవర్ చేసే 1759 మందులు, 280 శస్త్రచికిత్స పరికరాలు ఉన్నాయి.

ఈ లక్ష్యంతో, వివిధ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలోని 651 జిల్లాల్లో కొత్త జన ఔషధి కేంద్రాలను ప్రారంభించేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించడానికి పిఎంబిజెపి అమలు సంస్థ అయిన ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (పిఎంబిఐ) ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది.

ఈ పథకం స్థిరమైన, సాధారణ ఆదాయాలతో స్వయం ఉపాధికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. పిఎంబిజెపి కింద, జన ఔషధి కేంద్రాలకు రూ. 5.00 లక్షల ప్రోత్సాహకాన్ని ఆర్థిక సహాయం కింద అందిస్తుంది. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ ప్రాంతాలలో, ద్వీప ప్రాంతాలలో, నీతీ ఆయోగ చేత అభిలషణీయ జిల్లాలుగా గుర్తింపు పొందిన వెనుకబడిన ప్రాంతాలు లేదా మహిళా వ్యాపారవేత్తలు, మాజీ సైనికోద్యోగులు, దివ్యాంగులు, ఎస్‌సిలు ఉ ఎస్టీలు తెరిస్తే ఒక్కసారి అదనపు ప్రోత్సాహకం కింద రూ. 2.00 లక్షలను అందచేయనున్నారు.

శ్రీశైలం చేరుకున్న కర్ణాటక సీఎం బసవరాజు బొమ్మై

అమరావతి: జనవరి 13:కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై శ్రీశైల మహాక్షేత్రానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంతో పాటు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. ఈ మధ్యాహ్నం 12.45 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై వెంట మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప, క్యాబినెట్ మంత్రులు గోవింద్ కర్జోల్, మురుగేష్ నిర్రాని ఉన్నారు.

ఈసందర్భంగా కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప లకు ఏపీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, బాగల్‌కోట్ ఎమ్మెల్యే వీరన్నచారంతిమత్, రాయచూర్ ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, కర్ణాటక ఎమ్మెల్యే లు సిద్ధు శివాది, ఎ.ఎస్.పాటిల్, రాష్ట్రీయ ధర్మ జాగృతి మహాసమ్మేళన ప్రతినిధులు జగదీష్, గురురాజ్ చారంతిమట్, హర్షగుట్టేదార్, కౌశిక్, బసయ్య మహాలింగపురమత్, ప్రశాంతి దుగ్గతిమత్, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

సంక్రాంతికి ఊరెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి : సిద్ధిపేట సీపీ శ్వేత

మెదక్, జనవరి 13 (నేటినిజం ప్రతినిధి):సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాట్లు చేస్తున్నాం దొంగతనాల నివారణకు నిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఉన్న ప్రజలు పండుగకు ఊళ్లోకి వెళ్లేవారు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి సిద్ధిపేట పోలీస్ కమిషనర్ శ్వేత సూచించారు.

ఉదయం/పగలు వేళలల్లో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలి.

రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు సమాచారం వేంటన అందించాలి.

శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి.

విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచించారు.

వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు.

పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవటం మంచిదన్నారు.

ఇంట్లో కుటుంబసభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దని హెచ్చరించారు.

ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటమే మంచిదన్నారు. వాటిని బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలన్నారు.

తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడంమంచిదన్నారు.

పోలీస్‌శాఖ వారికి కొత్తవారి కదలికలపై, దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు.

ప్రత్యేకంగా చుట్టు పక్కల వారి ల్యాండ్‌

వాణిజ్య విధాన వేదిక (ట్రేడ్ పాలసీ ఫోరం) భారత్- అమెరికా మధ్య సున్నితమైన, స్నేహపూర్వక , నమ్మకమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించింది: శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జనవరి 13:భారత-. అమెరికా ట్రేడ్ పాలసీ ఫోరం రెండు దేశాల వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించడానికి సున్నితమైన, స్నేహపూర్వక ,నమ్మకమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించిందని కేంద్ర వాణిజ్య,పరిశ్రమల, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార- ప్రజా పంపిణీ , జవుళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. వాషింగ్టన్ డీసీలో జరిగిన 13వ మినిస్టీరియల్ ట్రేడ్ పాలసీ ఫోరం (టీపీఎఫ్) చర్చల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

నవంబర్ 2021 లో కొత్త రూపంలో తిరిగి ప్రారంభించిన టిపిఎఫ్, పరస్పర ప్రయోజనం ఉన్న అనేక అంశాలపై స్వేచ్ఛ గా,నిర్మొహమాటంగా చర్చించడానికి చాలా బలమైన ,ఫలిత ఆధారిత వేదికగా మారిందని శ్రీ గోయల్ అన్నారు. 13వ మినిస్టీరియల్ టిపిఎఫ్ సంభాషణ గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ, డబ్ల్యుటిఓ వివాదాలను పరిష్కరించడం, అడవిలో పట్టుబడిన రొయ్యల ఎగుమతులను పునఃప్రారంభించడం, వ్యాపార వీసాలను వేగవంతం చేయడం, స్థితిస్థాపక సరఫరా గొలుసులు, డేటాఅందించడం, వాతావరణ మార్పులను పరిష్కరించడం వంటి అంశాలపై చర్చించినట్టు చెప్పారు.

ఇరు దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్న డబ్ల్యుటిఓ వివాదాలకు ద్వైపాక్షిక పరిష్కారాలను కనుగొనడంపై బలమైన చర్చలు జరిగాయని శ్రీ గోయల్ చెప్పారు. ఈ అంశాలపై రాబోయే కొద్ది నెలల్లో సంతృప్తికరమైన ఫలితం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

భారత్ నుంచి అమెరికాకు అడవిలో పట్టుబడిన రొయ్యల ఎగుమతుల నేపథ్యాన్ని వివరిస్తూ, రొయ్యలు పట్టే ప్రాంతాల్లో చుట్టూ తాబేళ్ల సమస్య కారణంగా ఎగుమతులను అమెరికా నిషేధించిందని శ్రీ గోయల్ చెప్పారు.

భారతదేశం నుండి యుఎస్ఎకు పట్టుకున్న అడవి రొయ్యల ఎగుమతులను తిరిగి ప్రారంభించడానికి ఇరు దేశాల మధ్య ఫలవంతమైన చర్చలు జరిగాయని ఆయన చెప్పారు. సముద్ర తాబేళ్ల జనాభాపై చేపల వేట ప్రభావాన్ని తగ్గించే తాబేలు మినహాయింపు పరికరాన్ని అమెరికా మద్దతుతో రూపొందించినట్లు ఆయన తెలియజేశారు. ఈ పరికరాల ట్రయల్స్ విజయవంతంగా పూర్తయిన తర్వాత ఎగుమతులు తిరిగి ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

రెండు వైపులా వ్యాపార వ్యక్తుల వేగవంతమైన కదలికను సులభతరం చేయడానికి బిజినెస్ వీసాల జారీని వేగవంతం చేయాలని భారతదేశం యుఎస్ఎను అభ్యర్థించినట్టు ఆయన చెప్పారు. .

స్థితిస్థాపకత కలిగిన ప్రపంచ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం గురించి కూడా ప్రధాన చర్చ జరిగినట్టు తెలిపారు. టెలిమెడిసిన్ సేవలతో సహా అనేక రంగాలలో సమర్థవంతమైన, నమ్మకమైన సరఫరా గొలుసును కలిగి ఉండటానికి ఇరు దేశాలు ఆసక్తిగా ఉన్నాయని శ్రీ గోయల్ అన్నారు

సృజనాత్మక పరిశుభ్రమైన సాంకేతిక పరిజ్ఞానం, సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ, వాతావరణ మార్పులను పరిష్కరించడానికి అవసరమైన సాంకేతికతను ప్రోత్సహించడానికి స్థిరమైన ఫైనాన్స్ దిశగా పర్యావరణ సమస్యలపై చర్చలు జరిగాయని ఆయన తెలియజేశారు.

రెండు దేశాల మధ్య ఎక్కువ డేటా లభ్యత కోసం ఇరు దేశాలు ఆసక్తిని పంచుకున్నాయని, డేటా రక్షణ ,గోప్యతపై నిమగ్నతను కొనసాగిస్తున్నాయని ఆయన తెలియజేశారు.

డేటా సంరక్షణ,గోప్యతా బిల్లునుఎంఇఐటీవై పబ్లిక్ కన్సల్టేషన్ కోసం ఉంచిందని, ఇది పరిశ్రమ అవసరాలను సమలేఖనం చేయడానికి భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నం అని ఆయన అన్నారు.

స్థితిస్థాపక వాణిజ్యంపై కొత్త టిపిఎఫ్ వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఈ కొత్త వర్కింగ్ గ్రూప్, స్థితిస్థాపక సరఫరా గొలుసులను పెంపొందించడానికి, రేపటి సవాళ్లను ఎదుర్కోవటానికి స్థిరమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకోవడంలో సహాయపడే అనేక అంశాలపై చర్చలను మరింత లోతుగా చేయడానికి ఇరు పక్షాలకు వీలు కల్పిస్తుంది.

అమెరికా విదేశాంగ మంత్రి గినా రైమోండోతో తన సమావేశం గురించి మంత్రి వివరిస్తూ, సానుకూల సంభాషణ జరిగిందని, సిఇఒల ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో ఆయన మార్చిలో భారతదేశాన్ని సందర్శిస్తారని చెప్పారు.

వాణిజ్య వ్యాపారాలను, తయారీని విస్తరించడంలో సహాయపడటానికి బలమైన ఫ్రేమ్ వర్క్ తో ముందుకు రావడానికి రెండు వైపులా సిఇఒ ఫోరమ్ లు ఎంతో కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు.

సెమీకండక్టర్, రక్షణ ఉత్పత్తి, నాణ్యతా ప్రమాణాల చుట్టూ చట్టాలను బలోపేతం చేయడం వంటి రంగాలలో స్వయం సమృద్ధి సాధించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు సంబంధించిన అనేక ఇతర అంశాలపై కూడా చర్చించినట్లు ఆయన చెప్పారు.

ఐపిఇఎఫ్ పై తదుపరి రౌండ్ చర్చలకు భారతదేశం ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో ఆతిథ్యం ఇస్తుందని ఆయన తెలియజేశారు.

తన పర్యటన సందర్భంగా యుఎస్ కంపెనీల సిఇఒలతో సమావేశం గురించి మంత్రి మాట్లాడుతూ, భౌగోళిక ప్రాంతాలపై ఆధారపడటాన్ని వైవిధ్యపరచడానికి, తమ స్వంత తయారీ వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశాన్ని నమ్మకమైన భాగస్వామిగా చూస్తున్నారని చెప్పారు. భారీ మూలధనాన్ని పెట్టుబడి పెట్టడానికి , భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడానికి యుఎస్ కంపెనీలు ప్రతిష్టాత్మక ప్రణాళికలను కలిగిఉన్నాయని తెలిపారు. .

జిఎస్పికి సంబంధించిన పురోగతిపై అడిగిన ప్రశ్నకు శ్రీ గోయల్ సమాధానమిస్తూ, జిఎస్పిని పునరుద్ధరించాలని భారతదేశం అమెరికాను అభ్యర్థించిందని చెప్పారు. జిఎస్పి ఉపసంహరణ పెరుగుతున్న వాణిజ్య సంబంధాలకు హానికరం కాదని ఆయన స్పష్టం చేశారు.

చిన్న వాణిజ్య ఒప్పందాల గురించి శ్రీ గోయల్ మాట్లాడుతూ, ఇరు దేశాలు ద్వైపాక్షికంగా చిన్న వాణిజ్య ఒప్పందాల కంటే వాణిజ్యం ,పెట్టుబడుల కోసం చాలా పెద్ద ఒప్పందాలపై దృష్టి పెట్టాయని చెప్పారు. రెండు దేశాల మధ్య ఎక్కువ మార్కెట్ ప్రాప్యత, సులభ వ్యాపారం పై దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఐ.పి.ఇ.ఎఫ్ గురించి ఆయన మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత ,బహిరంగ ఇండో పసిఫిక్ పట్ల అమెరికా నిబద్ధతకు భారతదేశం అండగా నిలుస్తుందని అన్నారు.

అధికారిక స్థాయిలో తదుపరి పరస్పర కార్యకలాపాలు / చర్చలు జరగడానికి సందర్భం ,సూత్రాలను నిర్ణయించడం పై టిపిఎఫ్ మంత్రుల స్థాయిలో దృష్టి సారించిందని ఆయన అన్నారు. 1: 1 నిష్పత్తి ఆధారిత ఫలితాల నుండి బయట పడి ఇప్పుడు పెద్ద గణనీయమైన ఫలితాలను చూస్తున్నామని చెప్పారు. వ్యవసాయం, పశుపోషణ, ఎఫ్ఎస్ఎస్ఏఐ వంటి నిర్దిష్ట అంశాలపై పురోగతి సాధిస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రపంచ ప్రయోజనాలపై జి 20 చర్చలో సమతుల్యతను తీసుకురావడానికి జి 20 అధ్యక్ష పదవి నేడు ప్రపంచ దక్షిణ దేశాల గొంతుక, తక్కువ అభివృద్ధి చెందిన దేశాల గొంతుకగా ఉన్న భారతదేశానికి ఒక గొప్ప అవకాశం అని శ్రీ గోయల్ అన్నారు.

ఉదాహరణకు పర్యావరణ రంగంలో, ఇది అన్ని దేశాల సామూహిక బాధ్యత అయినప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలకు తక్కువ ఖర్చు ఫైనాన్స్, టెక్నాలజీ మద్దతు వంటి ధృవీకరణ చర్యలు అవసరమని గుర్తించడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. భారతదేశంలో జి 20 ప్రాధాన్యతలకు విస్తృతంగా మద్దతు లభించిందని, జి 20 ను నిజమైన శక్తివంతమైన సంస్థగా మార్చడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు పూర్తి మద్దతు ఇవ్వడానికి యుఎస్ఎ నిబద్ధతను ప్రకటించిందని, దీనిలో సుస్థిరత, వాతావరణ మార్పు, పేదరిక నిర్మూలన, ఎస్డిజిల చుట్టూ ఉన్న సమస్యలను మనం చర్చించగలమని ఆయన అన్నారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు నాయకత్వాన్ని అందించడానికి జి 20 అధ్యక్ష పదవి భారతదేశానికి ఉత్తేజకరమైన అవకాశం కాబోతోందని ఆయన అన్నారు. భారత దేశంలో జి-20 కార్యక్రమాలను గురించి ఆయనప్రసావిస్తూ, దేశంలోని 56 కి పైగా ప్రాంతాల్లో, ప్రతి రాష్ట్రం, ప్రతి కేంద్ర పాలిత ప్రాంతంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. జి 20 ఎంగేజ్మెంట్ కింద స్టార్టప్ 20 వంటి కొత్త కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తారు.

జన్మభూమి స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి అంతా కలిసి రావాలి

-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు

-తెలుగు ప్రజలకు భోగి-సంక్రాంతి శుభాకాంక్షలు..

అమరావతి జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలకు భోగి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదల ఇళ్లల్లో వేడుకలు చూడాలనే నాడు సంక్రాంతి కానుకలు ఇచ్చామన్నారు. జన్మభూమి స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి అంతా కలిసి రావాలని పిలుపిచ్చారు. క్రాంతి అంటే అభ్యుదయమని, సంపదలు, సంస్కృతి పరంగా పురోగతిని ఆశిస్తూ వచ్చే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. భోగి- సంక్రాంతి-కనుమ.. మూడురోజుల పండుగ సంక్రాంతి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పల్లెల్లో సందళ్లు, సరదాలు, జ్ఞాపకాలు పంచే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని, తెలుగువారందరూ పల్లె సీమలకు తరలే ఆత్మీయ పండుగని అన్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు.. పండుగను సంతోషంగా జరుపుకోవాలని నాడు ఆలోచించామన్నారు. టీడీపీ హయాంలో తొలిసారిగా పేదలకు పండుగ కానుకలు ఇచ్చే సాంప్రదాయానికి నాంది పలికామన్నారు. ఒక్క సంక్రాంతికే కాకుండా.. రంజాన్, క్రిస్మస్?లకు పండుగ కానుకలిచ్చామన్నారు. ఏడాదికి రూ.350 కోట్లు ఖర్చు చేసి పేదింట పండుగ సంతోషాన్ని నింపామన్నారు.

కోడి కత్తి కేసు లోసీఎం జగన్ కోర్టుకు రావాల్సిందే

-ఎన్ఐఏ కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

విజయవాడ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: కోడి కత్తి శ్రీనివాస్ కేసు లో ఎన్ఐఏ కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం జగన్ కోర్టుకు రావాల్సిందేనని కోర్టు టేప్ రికార్డర్?గా ఉండదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ కేసులో బాధితుడిని నేటి వరకూ ఎందుకు విచారించలేదని నిందితుడి తరపు న్యాయవాది సలీమ్ ప్రశ్నించారు. సమాధానంగా స్టేట్‌మెంట్ రికార్డు చేశామని ఎన్ఐఏ న్యాయవాది చెప్పారు. రికార్డు చేస్తే చార్జ్‌షీట్?లో ఎందుకు లేదని న్యాయమూర్తి ప్రశ్నించారు. బాధితుడిని విచారించకుండా మిగతా సాక్షులను.. విచారించి ఉపయోగం ఏముందని కోర్టు వ్యాఖ్యానించింది. బాధితుడిగా ఉన్న సీఎం కోర్టుకు రావాల్సిందేనని జడ్జి స్పష్టం చేశారు. 56 మందిని ఈ కేసులో విచారిస్తే 1 నుంచి 12 వరకూ ఉన్నవారి స్టేట్‌మెంట్లు.. చార్జ్?షీట్?లో ఎందుకు లేవని ఎన్ఐఏ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. ఈనెల 31వ తేదీ నుంచి విచారణకు న్యాయస్థానం షెడ్యూల్ ప్రకటించింది. కోర్టుకు బాధితుడు సహా మిగతా వారంతా తప్పనిసరిగా హాజరుకావాలని జడ్జి స్పష్టం చేశారు. కాగా కోడి కత్తి కేసులో శ్రీనివాస్‌కు ఎన్ఐఏ కోర్టు బెయిల్ నిరాకరించింది.

ఉత్తర తెలంగాణపై దృష్టి సారించిన తెదేపా?

హైదరాబాద్, జనవరి 13: పూర్వ వైభవాన్ని పునర్ ప్రతి ష్ఠించేందుకు తెలుగుదేశం పార్టీ పక్కాగాజకీయ ప్రణాళికలతో అడుగులు వేస్తుంది. అభివృద్ధి, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణలో తిరిగి అడ్డా వేసేం దుకు రాజకీయ వ్యూహ రచన చేసింది. ఖమ్మం బహిరంగ సభతో దక్షిణ తెలంగాణలో తెలుగుదేశం ఉనికి చాటుకున్నట్లే నిజామాబాద్ సభతో ఉత్తర తెలంగాణ లో టిడిపి స్థానాన్ని పదిల పర్చుకునేందుకు వ్యూహ రచన చేస్తుంది. ఇప్పటికే గతంలో ఉత్తర తెలంగాణలో ఉన్న టిడిపి కమిటీలు, నాయ కుల జాబితాను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పరి శీలించి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కు సూచనలు చేశారు. ఈ సూచనల మేరకు గతంలో టిడిపి కి కంచుకోటగా ఉన్న ప్రాంతాలు, నాయకులు, త్యాగాలకు సిద్ధంగా ఉన్న శ్రేణుల జాబితాలను పరిశీలించారు. ఉత్తర తెలంగాణ లో పార్టీలు మారిన నాయకులను తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తూ ఫోన్లు చేస్తున్నట్లు సమాచారం.

అయితే పార్టీలు మారిన నాయకుల్లో పదవులు పొందిన వారు మినహా రెండవ శ్రేణి నాయకులు తిరిగి టిడిపిలోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. నిజామాబాద్ బహిరంగ సభలో పలువురు ఉత్తర తెలంగాణ లోని వివిధ పార్టీల నాయకులు టిడిపిలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం లభించింది. ఫిబ్రవరీ 12,లేదా 13 వ తేదీన బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు టిడిపి అధిష్టానం నిర్ణయించింది. అయితే ఈ రెండుతేదీల్లో ఒకతేదీని టిడిపి అధినేత చంద్రబాబు ఖరారు చేయున్నట్లు కాసాని చెప్పారు. అయితే సంక్రాంతి అనంతరం టిడిపి తెలంగాణ నాయకులు నిజమాబాద్ లో క్షేత్ర స్థాయి పర్యటనలు, సమావేశాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయనున్నారు. బహిరంగ సభలోగా నిజామాబాద్ లో ర్యాలీలు, పర్యటనలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయాలని టిడిపి రాష్ట్ర నాయకత్వం నిర్వహించి. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు అవసరమైన అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని టిడిపి యోచి స్తోంది. సంక్రాంతి అనంతరం మొదటి దశగా ఉత్తర తెలం గాణలో విస్తృత స్థాయి పర్యటలు చేయాలని నిర్ణయించారు.

తెలంగాణలో రోడ్ షోలు

నిజామాబాద్ బహిరంగ సభ అనంతరం తెలంగాణలో రోడ్ షోలు నిర్వహించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణ టిడిపి నాయకత్వం కోరింది. అయితే చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అయితే నిజమాబాద్, కరీంనగర్, వరంగల్ బహిరంగ సభల అనంతరం రోడ్ షాలు నిర్వహించి ఎన్నికల తేదీల ప్రకటన వచ్చే సమయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో సింహగర్జన నిర్వహించాలని ఇప్పటికే టిడిపి అధిష్టానం నిర్ణయించింది.

బహిరంగ సభలు నిర్వహించే ముందు ఇంటింటికి టిడిపి, ఇంటింటికి బొట్టు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చెప్పారు. అలాగే బహిరంగ సభల నిహణ కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ఇప్పటికే నిజమాబాద్ టిడిపి నాయకులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిజామాబాద్ బహిరంగ సభ అనంతరం తెలంగాణ పార్లమెంట్ నియోజక వర్గాల నాయకులను, జిల్లాపార్టీ అధ్యక్షులతో పాటు కార్యవర్గ సభ్యులను నియమించనున్నట్లు తెలిపారు. సెటిలర్లు ఇప్పటికే టిడిపితో మంతనాలు జరుపుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో పూర్వవైభవాన్ని పునర్ ప్రతిష్టించే అవకాశాలు పుష్కలంగా ఉండటంతో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి పార్టీశ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయో రాబోయే ఎన్నికలే నిర్ణయిస్తాయని పలువురు భావిస్తున్నారు.

సీఎం కేసీఆర్ సభకు పెద్ద సంఖ్యలో తరలిరండి : ఎంపీ రవిచంద్ర

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంలో ఈనెల 18వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గులాబీ శ్రేణులు, ప్రజలను కోరారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఆ పక్కనే జరిగే భారీ బహిరంగ సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడంలో భాగంగా జన సమీకరణ కోసం ఆయన శుక్రవారం చింతకాని మండలం వందనంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు నారపోగు వెంకటేశ్వర్లు, సర్పంచ్ కోరేపల్లి సునీత, ఉప సర్పంచ్ షేక్ ఖధీర్ బాబు, మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు కేరళ, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్యమం త్రులు విజయన్, భగవంత్ సింగ్ మాన్, అరవింద్ కేజ్రీవాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొనే ఈ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవం తం చేయాలి అందిగా ఎంపీ వారిని కోరారు.

జోషిమఠ్ పట్టణం మునిగిపోనుందా!

-ఇస్రో సంచలన శాటిలైట్ నివేదిక

డెహ్రాడూన్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పవిత్ర పట్టణమైన జోషిమఠ్ విషయంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సంచలన నివేదిక విడుదల చేసింది. ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సి) జోషిమఠ్ పట్టణ ఉపగ్రహ చిత్రాలను తాజాగా విడుదల చేసింది. జోషిమఠ్ పట్టణం మొత్తం మునిగిపోయే అవకాశం ఉందని భూమి క్షీణతపై ఇస్రో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. జోషిమఠ్ పట్టణ శాటిలైట్ చిత్రాలు కార్టోశాట్-2ఎస్ ఉపగ్రహం నుంచి ఇస్రో తీసుకొని పరిశీలించింది. హైదరాబాద్‌కు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ జోషిమఠ్ పట్టణంలో మునిగిపోనున్న ప్రాంతాల ఉపగ్రహ చిత్రాలను విడుదల చేసింది.

సెన్సిటివ్ జోన్‌గా నరసింహ ఆలయం

ఈ శాటిలైట్ చిత్రాల్లో ఆర్మీ క్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. గత హెలిప్యాడ్, నరసింహ ఆలయంతో సహా మొత్తం పట్టణం సెన్సిటివ్ జోన్‌గా ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇస్రో విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ఆధారంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రమాదకర ప్రాంతాలైన జోషిమఠ్ లో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తోంది. జోషిమఠ్ ప్రాంతాల్లోని ప్రజలను ప్రాధాన్యమిచ్చి సుం ఏడాది నవంబర్, డిసెంబరు నెలల్లో జోషిమఠ్ పట్టణ భూమి క్షీణించిందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

కూలిపోనున్న రహదారులు

భూమి కుంగిపోవడంతో జోషిమఠ్-ఔలీ రహదారి కూడా కూలిపోనుందని ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. జోషిమఠ్ పట్టణంలో భూమి కుంగిపోయిన తర్వాత ఇళ్లు, రోడ్లకు పగుళ్లు రావడంపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తున్నప్పటికీ.. ఇస్రో ప్రాథమిక నివేదికలో వెల్లడైన విషయాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి.

21న నాగోబా జాతర ప్రారంభం...

హైదరాబాద్, జనవరి 13: విష స్థితి గల భుజంగాలను పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం. జ్ఞానం, బలం, పునరుత్పాదనకు చిహ్నంగా భావించే నాగులను పూజించ డం భారతదేశంలో వేలాది సంవత్సరాలుగా జీవంపోసు కున్న సంస్కృతి. భారతపురాణ, పితిహాసాల్లో నాగులకు అత్యంత ప్రాధాన్యత ఉంది. సింధులోయ నాగరికత. బౌద్ధ మతంలో నాగ సర్పాలకు విశేష ప్రాధాన్యత ఉంది. అందుకే దేశాన్ని కర్మభూమి, నాగభూమి అని సంబోధిస్తుంటారు. అయితే తరాలు మారినా, ఆధునిక సాంకేతిక విప్లవం కొనసాగుతున్నా నాగులకు గుళ్లు కట్టి పూజించే ఆచారం నేటికీ ఉంది. ప్రధానంగా గిరిజనులు నాగదేవతను కుల దైవంగా ఆచరించడంతో పాటు ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర చేయడం తెలంగాణకే సొంతం. దట్టమైన అడవి ప్రాంతం, పీపుల్స్ వార్ ఉద్యమాలకు ఒకప్పటి రణ క్షేత్రం ఇంద్రవెల్లి లో నిర్వహించే నాగోబా జాతర ఆసియా ఖండంలో అతిపెద్ద జాతర. ఈ పండుగను రాష్ట్ర పండుగగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించి ఏర్పాట్లు చేస్తుండటంతో గిరిజనులు మరింత ఉత్సాహంతో జాతరఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

నాగోబా జాతర నిర్వహణలో అత్యంత క్రమశిక్షణ, నిష్ఠతో చేయాల్సిన సంప్రదాయ క్రతువులు అనేకం ఉన్నాయి. ఇందులో ప్రధానంగా చెప్పు?లు లేకుండా 250 కిలోమీటర్లు ప్రయాణించి గంగాజలం(ఉత్తర తెలంగాణలో గోదావరిని గంగా భావిస్తుంటారు)తీసుకువచ్చి నాగోబా ఆలయంలోని నాగదేవతను అభిషేకించడం. ప్రస్తుతం ఈ తంతు కొనసాగుతోంది. గోదావరి జలాలను తీసుకు వచ్చేందుకు 151 మంది మోస్త్రం వంశస్తులు బయలుదేరి మంచిర్యాల జిల్లా కలమడుగు నుంచి జలాలను ఆదిలా బాద్ జిల్లాలోని కేస్లాపూర్‌కు తీసకువెళ్తున్నారు. జనవరి 21న నాగోబా దేవుడికి ఈ జలాలతో అభిషేకించి మహాపూజ చేసి నాగోబా జాతరను ప్రారంభిస్తారు. కేస్లాపూర్ నుంచి 151 మంది మోస్త్రం వంశస్తులు గంగాజలం కోసం 5మండ లాలు, 22 మారుమూల గ్రామాల మీదుగాపాదయాత్ర కొనసాగించి జన్నారం మండలంలోని కలమడుగు ప్రాంతానికి చేరుకున్నారు. తిరుగుప్రయాణం చేసి జనవరి 17న ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవికి పూజచేస్తారు. అనంతరం జనవరి 21 రాత్రి 10 గంటలకు గంగాజలంతో నాగోబా దేవుడికి అభిషేకం నిర్వహించి మహాజాతర ప్రారంభిస్తారు. నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకటరావు, పూజారి కోసు ప్రధాన్ దాదేరావు ఆధ్వర్యంలో ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క సారక్క జాతర అనంతరం అతిపెద్ద జాతర నాగోబా జాతర. ఇక్కడ నాగదేవ తలు పూజలందు కుంటాయి. ఈ జాతరకు ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, హిమాలయ ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వేలాది మంది గిరిజనులు పాల్గొంటారు. తెలంగాణలో ప్రతిసంవత్సరం ఘనంగా నిర్వహించే నాగోబా జాతరను ఆదివాసీలు అత్యంతపవిత్రంగా నిర్వహి స్తారు. ప్రతి సంవత్సరం ఈ పండుగసందర్భంగా ప్రపంచ శాంతికోసం నవ్వుల నూనె తాగడం ఇక్కడ ఆనవాయితీ. ఆదివాసీ తొడం వంశీయుల ఆడపడుచు మెస్త్రం నాగుబా యు 2.5 కిలోల నువ్వుల నూనె తాగారు. ప్రతి ఏడాది పుష్య మాసంలో ఖాందేవునికి మహా పూజ నిర్వహించి నూనెతా గడం ఆనవాయితీగావస్తుంది. అలాగే గిరిజన పోరాటాలు, నృత్యాలు ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

భారతదేశంలో తొలిసారి బాస్మతి బియ్యం కోసం సమగ్ర నియంత్రణ ప్రమాణాలను ప్రకటించిన ఎఫ్ఎస్ఎస్ఎఐ

న్యూఢిల్లీ, జనవరి 13: దేశంలో మొట్టమొదటిసారిగా ఫుడ్ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ - భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ) బాస్మతి బియ్యం ((బ్రౌన్ బాస్మతి బియ్యం, మిల్లింగ్ బాస్మతి బియ్యం, మిల్లింగ్ బ్రౌన్ బాస్మతి బిసయ్యం, తేలికపాటి, సగం ఉడకబెట్టిన బాస్మతి బియ్యంతో సహా) ఆహార భద్రత గుర్తింపు ప్రమాణాలను నిర్దేశించింది. ఆహార భద్రత, ప్రమాణాలు (ఆహార ఉత్పత్తుల ప్రమాణాలు, ఆహార సంకలిత పదార్థాలు) మొదటి సవరణలు నిబంధనలు , 2023ను భారత గెజిట్‌లో నోటిఫై చేసింది.

ఈ ప్రమాణాల ప్రకారం, బాస్మతి బియ్యం సహజ సువాసనల లక్షణాలను కలిగి ఉండటమే కాక, కృత్రిమ రంగులు, పాలిషింగ్ ఏజెంట్లు, కృత్రిమ సువాసనలు లేకుండా ఉండాలి. బాస్మతి బియ్యానికి సంబంధించి భిన్న గుర్తింపు, ఉడికించిన తర్వాత బియ్యం గింజల పొడుగు నిష్పత్తి, తేమ గరిష్ట పరిమితులు, అమైలోస్ పరిణామం, యూరిక్ ఆసిడ్ (మూత్రికామ్లము), లోపభూయిష్ట/ పాడైన గింజలు, ఇతరయేతర బియ్యం తదితరాల భిన్న గుర్తింపు కలిగిన నాణ్యత పరామితులను నిర్దేశిస్తుంది.

జాతీయంగా, అంతర్జాతీయంగా బాస్మతి బియ్యం వాణిజ్యంలో న్యాయమైన పద్ధతులను నెలకొల్పడం, వినియోగదారుల ప్రయోజనాన్ని పరిరక్షించి, నెలకొల్పాలన్నది ఈ ప్రమాణాల లక్ష్యం. ఈ ప్రమాణాలు 1 ఆగస్టు, 2023 నుంచి అమలవుతాయి.

బాస్మతి బియ్యం అనేది భారత ఉపఖండంలోని హిమాలయ పర్వత ప్రాంతాలలో పండించే శ్రేష్టమైన రకం వరి, దాని పొడవైన గింజ పరిణామానికి. మెత్తటి ఆకృతి, ప్రత్యేకమైన స్వాభావిక సువాసన, రుచ

పవన్ సీజనల్ పొలిటీషియన్... మంత్రి ధర్మాన

శ్రీకాకుళం జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ పవన్ సీజనల్ పొలిటీషియన్ అని, యువతను అజ్ఞానంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నాటి కిడ్నీ బాధితుల సమస్యలు నేడు ఉన్నాయా? అని ప్రశ్నించారు. పుస్తకాలు చదవడం కాదని.. ఆ గొప్పవారి భావజాలం పవన్‌లో కనిపించాలన్నారు. అమరావతి పేరుతో జరుగుతున్న రియల్‌ఎస్టేట్‌ను పవన్ సమర్థిస్తున్నారని విమర్శించారు. పవన్ ఎవరితో కలిసి ప్రయాణం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. నిజాయితీ ఉన్న నేతలకు మద్దతు ఇస్తామని చెబుతున్నారని, అవినీతిపరుడైన చంద్రబాబును సమర్థించి శ్రీశ్రీ నీతులు చెబుతావా? అంటూ నిలదీశారు. పవన్ కల్యాణ్‌కు ఒక స్టాండ్ లేదని, తన లక్ష్యాన్ని ఎందుకు చేరుకోలేకపోతున్నారో పవన్ ఆలోచించాలని ధర్మాన ప్రసాదరావు అన్నారు.

ప్రజల పన్నులన్నీ తీసుకువెళ్లి అమరావతి అభివృద్ధి చేస్తామంటే ఈ ప్రాంత వ్యక్తిగా తాను అంగీకరించని ధర్మాన ప్రసాదరావు అన్నారు. చంద్రబాబుకు పొరపాటున అధికారం ఇస్తే మళ్ళీ అమరావతిలోనే పెట్టుబడి పెడతారన్నారు. ఒకవేళ అదే జరిగితే విశాఖ కేంద్రంగా తమకు ప్రత్యేక రాష్ట్రం అడుగుతామన్నారు. తాను సైనికుల భూములు కబ్జా చేశానంటున్నారని.. తాను భూమి కబ్జా చేశానని ఏ సైనికుడైనా చెప్పారా? అని ధర్మాన ప్రశ్నించారు.

హెచ్ఆర్సీ తెలంగాణ చైర్మన్‌గా కెఎల్ కుమార్ నియామకం

– ఉత్తమ అవార్డు అందుకున్న కె.ఎల్.కుమార్

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): ముంబై నగరంలో జరిగిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెమినార్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్లోబల్ పీస్ అవార్డును ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించిన కె ఎల్ కుమార్ కి ఉత్తమ అవార్డుకు ఎన్నికయ్యారు. కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేక రాష్ట్రాల్లో ఫైట్ ఫర్ యువర్ రైట్ అనే నినాదంతో మానవ హక్కులను కాపాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగే చోట ప్రజలకు అండగా ఉంటూ అనేక సమస్యలను పరిష్కారించడంలో ముందుకు తీసుకెళ్తుంది. ముఖ్యంగా ఫ్యామిలీ కౌన్సిలింగ్, బాల కార్మికులు, ఉచిత న్యాయ సేవ, మరియు అనేక పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కె.ఎల్.కుమార్ కరోనా టైంలో దాదాపు పదివేల మందికి నిత్యవసర సరుకులు, భోజనాలు, దుస్తులు, అందించారు. వారి సేవలను గుర్తించి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారిని సన్మానించి అభినందించారు. హెచ్ఆర్సి తెలంగాణ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి అన్ని జిల్లాల్లో కమిటీలు వేసి సమస్యలపై స్పందించి పరిష్కరించడం. పేదవారిని వికలాంగులను వృద్ధులను అనాథలను చేరదీసి వారికి భోజనము, నిత్యవసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు, పంపిణి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కే ఎల్ కుమార్ ని నేషనల్ కమిటీ అభినందించి గుర్తించి "బెస్ట్ సోషల్ వర్కర్" అవార్డు సేవరత్న అవార్డులను అందజేశారు. నేషనల్ చైర్మన్ హాజీ షేక్, వైస్ చైర్మన్‌ఖలీపుతల్లా బాష, జనరల్ సెక్రెటరీ అనుయా రెడ్డి, నేషనల్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. మునుముందు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కుల మత రాజకీయాలకతీతంగా హెచ్ఆర్సీ ద్వారా అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేస్తానని మీవంతు సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మానవసేవే మాధవసేవగా ముందుకు వెళతానని ఫైట్ ఫర్ రైట్ హెచ్ఆర్సిని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపదంలో నడిపిస్తానని మాటిస్తూ మీ ఆశీస్సులు నాకు తోడుగా ఉండాలన్నారు.

టీటీడీ వసతి గదులకు సంబంధించిన వాస్తవాలు గ్రహించండి : పోకల అశోక్ కుమార్

తిరుపతి, జనవరి 13: వాస్తవాలు గ్రహించండి అసలు నిజం ఇది అని టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బైరాగిపట్టిల్లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ కుమార్ మాట్లాడుతూ? తిరుమలలో టీటీడీ వసతి గదులకు సంబంధించిన వాస్తవాలు. "తిరుమలలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం మొత్తం 7500 గదులు ఉన్నాయి. అందులో 5000 గదులు 50 రూపాయలు, 100 రూపాయలు టారిఫ్ తో భక్తులకు టీటీడీ వారు అందిస్తున్నారు. అంటే 75% సామాన్య భక్తులకు అందుబాటులోనే టీటీడీ వారు సౌకర్యవంతమైన వసతులను అందిస్తున్నారు. ఈ 5000 రూములను ప్రస్తుత ప్రభుత్వం, ప్రస్తుత టీటీడీ ట్రస్ట్ బోర్డు 120 కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరణ పనులను చేపట్టి, దిగ్విజయంగా పూర్తి చేసి ఒక రూపాయి కూడా అదనంగా అద్దెను పెంచలేదు. అదే విధంగా 1250 గదులు, రూ.1000 టారిఫ్ తో ఉండేటివి ఎవరైతే ఆన్ లైన్ ద్వారా 300 రూపాయల ఎస్ఈడి దర్శనాలు బుక్ చేసుకుంటారో వారికి అడ్వాన్స్ ఆన్ లైన్ అకామిడేషన్ ఆప్షన్ ద్వారా బుక్ చేసుకునేందుకు గాను ఈ 1250 గదులను అందుబాటులో ఉన్నాయని వివరించారు. మిగతా 1250 గదులు తిరుమలలోని పద్మావతి ఏరియాలో వీవీఐపీల కేటాయింపుల కోసం ఉంచబడినవి. వీవీఐపీలకు కేటాయించబడిన ఈ 1250 గదులలో 170 గదులకు మాత్రమే ఏర్ కండిషన్ (ఏసీ) లాంటి వసతులు లేకపోవడం, వాటిని ఆధునికరించడంలో భాగంగా ఏసీలు, గీజర్లు, వుడెన్ కబోర్డ్స్, కాట్స్ లాంటివి సుమారు 8 లక్షలు ఒక్కొక్క గదికి వెచ్చించి పద్మావతి ఏరియాలో మిగతా రూముల్లో ఎటువంటి సదుపాయాలు ఉన్నాయో అదేవిధంగా ఉండేలా ఈ 170 గదులని కూడా ఆధునీకరించడం జరిగినది. అదేవిధంగా పద్మావతి ఏరియాలో వివిఐపిలకు కేటాయించే మిగతా రూములకు ఏ విధంగా ధరలు ఉన్నాయో అదేవిధంగా ఈ ఆధునికరించిన 170 గదులకు కూడా ధరలు నిర్ణయించడం జరిగినది. ఈ ఆధునికరించిన 170 గదులు ఆల్రెడీ వివిఐపీలకు కేటాయిస్తున్న రూములే తప్ప సామాన్యులకు కేటాయించే గదులు కావు. దీనివల్ల తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎటువంటి ఆదాయం కూడా. పై వాటితో పాటు 15,000 మంది సామాన్య భక్తులు ఉచితంగా ఉండేందుకు, వారికి లాకర్లతో పాటు తిరుమలలో యాత్రికుల సౌకర్యాల సముదాయం (పి.ఎ.సి) నాలుగు ఉన్నాయి. గత బోర్డులో ఇంకా 5000 మంది సామాన్య భక్తుల వసతి సౌకర్యం కల్పించడం కొరకు ఇంకో పి.ఏసి.ని నిర్మించుటకు 100 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయించి, నిర్మాణం కూడా మొదలుపెట్టింది టీటీడీ యాజమాన్యం. ఏదైతే సామాన్య భక్తుల కొరకు కేటాయించే 50 రూపాయలు, 100 రూపాయలు అద్దెలతో ఉన్న వసతి సముదాయాలనుకు ఎటువంటి అద్దెలు పెంచకపోగా 120 కోట్లు వెచ్చించి అధునీకరించారు. ఇంకో 100 కోట్లు అదనంగా వెచ్చించి సామాన్య భక్తులకు ఉచితంగా వసతిని అందించేందుకు గాను మరో పీఏసీ ని కూడా నిర్మిస్తున్న టిటిడి యాజమాన్యం. ప్రస్తుతం అద్దెలు పెంచింది పద్మావతి ఏరియాలో వివిఐపిలకు కేటాయించే 170 ఆధునికరించిన గదులకు మాత్రమే పెంచారు తప్ప, సామాన్య భక్తులకు కేటాయించే గదులకు సంబంధించిన అద్దెలులో ఒక రూపాయి కూడా పెంచలేదు. దీనిని కొందరు రాజకీయ దురుద్దేశంతో వక్రీకరించి విష ప్రచారం చేస్తున్నారు. దయచేసి తిరుమల శ్రీవారి భక్తులందరూ కూడా గమనించవలసిందిగా కోరుచున్నాము.

భారత్ - అమెరికా వాణిజ్య విధాన ఫోరంపై సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 13:2023 జనవరి 11న వాషింగ్టన్ డీసీలో భారత్– అమెరికా ట్రేడ్ పాలసీ ఫోరం (టీపీఎఫ్) 13వ మంత్రుల స్థాయి సమావేశం జరిగింది. భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్, యుఎస్ వాణిజ్య ప్రతినిధి రాయబారి కేథరిన్ తాయ్ ఈ సమావేశానికి సహ అధ్యక్షత వహించారు.

చర్చలు ముగిసిన తరువాత, ఈ క్రింది సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

రెండు దేశాలలోని కార్మిక వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ధృఢమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను ఏర్పరచుకోవడంలోశ్రీనూ, ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను పెంపొందించడంలోనూ టిపిఎఫ్ ప్రాముఖ్యతను మంత్రులు వివరించారు. వస్తువులు,సేవల ద్వైపాక్షిక వాణిజ్యం వేగంగా పెరుగుతూనే ఉందని, 2021 లో సుమారు 160 బిలియన్ డాలర్లకు చేరుకుందని వారు ప్రశంసించారు. ఈ పెంపును స్వాగతిస్తూ, అయితే ఆర్థిక వ్యవస్థల పరిమాణం లో గణనీయమైన సామర్థ్యం నెరవేరలేదని పేర్కొన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడం , వివిధ రంగాలకు విస్తరించడం కొనసాగించాలనే లక్ష్యంతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోవాలనే పరస్పర ఆకాంక్షను వారు వ్యక్తం చేశారు.

12 వ టిపిఎఫ్ మినిస్టీరియల్ నుంచి టిపిఎఫ్ వర్కింగ్ గ్రూపుల ద్వారా చేపట్టిన పనులను మంత్రులు ప్రస్తావించారు. 2021 టిపిఎఫ్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్న నిర్దిష్ట వాణిజ్య సమస్యల ప్రాముఖ్యతను వారు పునరుద్ఘాటించారు మంత్రులు,వారి సీనియర్ అధికారులు పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం ద్వారా ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగడానికి కృషి చేయాలని ఆదేశించారు

ఇండో–పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ప్రాస్పెరిటీ (ఐపీఈఎఫ్)లో భారత్ పాల్గొనడాన్ని అమెరికా స్వాగతించింది.

రాయబారి తాయ్ , మంత్రి గోయల్ ఐపిఇఎఫ్ చొరవకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో నిరంతర వృద్ధి, శాంతి , సౌభాగ్యానికి భాగస్వామ్య దేశాల మధ్య లోతైన ఆర్థిక భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని, ఐపిఇఎఫ్ ఈ ప్రాంతానికి స్పష్టమైన ప్రయోజనాలను తెస్తుందని ఆకాంక్షించారు.

డబ్ల్యూటీఓ పన్నెండవ మంత్రుల సమావేశంలో సాధించిన ఫలితాలను మంత్రులు స్వాగతించారు స్పష్టమైన, వాస్తవిక ,అర్థవంతమైన ఫలితాలను సాధించడానికి డబ్ల్యూటీఓ మంత్రిత్వ నిర్ణయాలతో సహా డబ్ల్యూటీఓ లో నిర్మాణాత్మకంగా పనిచేయడం కొనసాగించాలనే తమ ఉమ్మడి ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు. డబ్ల్యూటీఓ మౌలిక సూత్రాలను వారు గుర్తు చేస్తూ, డబ్ల్యూటీఓ సంస్కరణ బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని . డబ్ల్యూటీఓ తన మూల లక్ష్యాలను మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లడానికి ఇంకా మన ప్రజలందరి అవసరాలకు ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుందని వారుఅన్నారు. .

భారతదేశ జి 20 అధ్యక్షత హోదాను అంబాసిడర్ తాయ్ స్వాగతించారు వాణిజ్యం ,పెట్టుబడి వర్కింగ్ గ్రూపులో భారత్ తో కలిసి పనిచేయడానికి అమెరికా యునైటెడ్ స్టేట్స్ ఎదురు చూస్తోందని అన్నారు. ప్రపంచ వాణిజ్య సమస్యలపై సభ్య దేశాల మధ్య సమన్వయం, సహకారాన్ని పెంచడానికి నిర్మాణాత్మక సంభాషణలను ప్రారంభించడానికి జి 20 ఉపయోగకరమైన వేదిక కాగలదని ఆమె పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్న డబ్ల్యుటిఓ వివాదాలపై పరస్పరం అంగీకరించిన పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో తమ అధికారుల మధ్య ఇటీవల పనిని వేగవంతం చేయడాన్ని మంత్రులు స్వాగతించారు. రాబోయే నెలల్లో సంతృప్తికరమైన ఫలితాలను సాధించే విధంగా ఈ ప్రక్రియను కొనసాగించాలని వారు అధికారులను ఆదేశించారు.

అపరిష్కృతంగా ఉన్న వాణిజ్య సమస్యల పరిష్కారంలో కలిసి పనిచేయడాన్ని కొనసాగించాలని మంత్రులు తమ ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు ఆ సమస్యలలో ఎంపిక చేసిన అనేక అంశాలపై చేపట్టబోయే కార్యాచరణను వివరించారు.

డ్రగ్స్, మెడికల్ డివైజెస్, కాస్మోటిక్స్ చట్టం ముసాయిదాపై భారతదేశ ప్రారంభ బహిరంగ సంప్రదింపులను అమెరికా ప్రశంసించింది.ముసాయిదా బిల్లుపై వ్యాఖ్యలు , సూచనలను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ప్రామాణిక పద్ధతుల ప్రకారం పరిశీలిస్తున్నట్లు భారతదేశం పేర్కొంది. సంబంధిత నియమనిబంధనలపై ముందుకు సాగవలసిన అవసరాన్ని అమెరికా, భారత్ గుర్తించాయి.

డబ్ల్యూటీఓ టీబీటీ ఒప్పందానికి అనుగుణంగా కొత్త నాణ్యతా నియంత్రణ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకొని, అవసరమైన దానికంటే ఎక్కువ వాణిజ్య నియంత్రణ చర్యలు తీసుకోకుండా చూసుకోవడానికి పబ్లిక్ నోటీస్,కామెంట్ పీరియడ్ లను అందించడం లో భారతదేశం నిబద్ధతను అమెరికా స్వాగతించింది.

ఎన్ఓఏఏ సాంకేతిక సహకారంతో టర్బిల్ ఎక్స్ క్లూడర్ డివైస్ (టెడ్) డిజైన్ ను ఖరారు చేయడాన్ని మంత్రులు స్వాగతించారు.టెడ్ ట్రయల్స్ ను వేగవంతం చేయడానికి భారతదేశం– అమెరికా మధ్య సహకారం సముద్ర తాబేళ్ల జనాభాపై వేట ప్రభావాన్ని తగ్గించడంలో టిఇడిలు ప్రభావవంతంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. భారతదేశంలో టెడ్ ట్రయల్స్ పూర్తి చేయడానికి కొనసాగుతున్న పనులు 2023 ప్రారంభంలో కూడా కొనసాగుతాయనివారు పేర్కొన్నారు.

నిబంధనల భారాన్ని తగ్గించడానికి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి మాండేటరీ టెస్టింగ్ అండ్ సర్టిఫికేషన్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ఎక్విప్ మెంట్ (ఎంటిసిటిఇ) ,నిర్బంధ రిజిస్ట్రేషన్ ఆర్డర్ (సిఆర్ఓ) కింద కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలపై నిబంధనలను క్రమబద్ధీకరించే ప్రయత్నాలను అమెరికా స్వాగతించింది. ఎలక్ట్రానిక్స్ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాల వినియోగం, ధృవీకరణ మదింపు విధానాలు, కామన్ స్టాండర్డ్ రికగ్నిషన్ అరేంజ్ మెంట్ (సీసీఆర్ ఏ) పై సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకునేందుకు ఇరు పక్షాలు ఆసక్తి కనబరిచాయి.

మేధో సంపత్తి (ఐపి) పై నిరంతర నిమగ్నతను మంత్రులు స్వాగతించారు మేధో సంపత్తి రక్షణ ,అమలు ఆవిష్కరణల ప్రోత్సాహంతో పాటు ఐపి –ఇంటెన్సివ్ పరిశ్రమలలో ద్వైపాక్షిక వాణిజ్యం ,పెట్టుబడులకు దోహదం చేస్తుందని వారు పునరుద్ఘాటించారు.

టిపిఎఫ్ ఐపి వర్కింగ్ గ్రూప్ నిరంతర కృషిని వారు ప్రశంసించారు. ఐపి అమలుకు సంబంధించిన సమస్యలపై నిమగ్నం కావడంలో దాని ఇటీవలి పురోగతిని సమీక్షించారు. పేటెంట్ల పనితీరుకు సంబంధించిన వ్యాపార గోప్యమైన సమాచారం, పేటెంట్ దరఖాస్తు వ్యతిరేకతలు , ట్రేడ్ మార్క్ ఉల్లంఘన దర్యాప్తు లను క్రమబద్ధీకరించడంతో సహా తన ఐపి పాలన నిర్వహణకు సంబంధించి భారతదేశ స్థానిక సంప్రదింపులను అమెరికా స్వాగతించింది. ప్రపంచ మేధో సంపత్తి సంస్థ కాపీరైట్ ఒప్పందం,ప్రపంచ మేధో సంపత్తి సంస్థ పనితీరు ,ఫోనోగ్రామ్ ఒప్పందం కింద కట్టుబాట్ల దృష్ట్యా కాపీరైట్ నిబంధనలపై నిమగ్నం కావలసిన అవసరం ఉందని రెండు దేశాలు అంగీకరించాయి.

కోవిడ్ మహమ్మారి సమయంలో రోగులకు సరసమైన వైద్య పరికరాల అందుబాటుపై ట్రేడ్ మార్జిన్ హేతుబద్ధీకరణ (టిఎంఆర్) సానుకూల ప్రభావాన్ని మంత్రులు గుర్తించారు. రోగులకు సరసమైన ధరలకు అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటు చేయడానికి వీలు కల్పించే కార్డియాక్ స్టెంట్లు ,మోకాలి ఇంప్లాంట్ ల ధరల నమన్యలపై అభిప్రాయాలను పంచుకోవడాన్ని కొనసాగించాలని వారు అంగీకరించారు.

యుఎన్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డిఎ) తనిఖీలను తిరిగి ప్రారంభించడాన్ని భారతదేశం ప్రశంసించింది. కొత్త సౌకర్యాలు,ప్రాధాన్యత లేని ప్రాంతాల తనిఖీలను కూడా వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించాలని యుఎస్ ప్రతినిధి వర్గాన్ని కోరింది.

యు.ఎస్. జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్ ప్రోగ్రామ్ కింద తన లబ్దిదారు హోదాను పునరుద్ధరించడానికి భారతదేశం ఆసక్తిని వ్యక్తం చేసింది. యుఎస్ కాంగ్రెస్ నిర్ణయించిన అర్హత ప్రమాణాలకు సంబంధించి ఇది అవసరమని యునైటెడ్ స్టేట్స్ గుర్తించింది.

నిర్దేశిత సుంకాల తగ్గింపుపై కూడా అభిప్రాయాలను పంచుకున్న భారత్– అమెరికా

ఇరు పక్షాలకు ప్రయోజనం కలిగించే కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల అందుబాటును ఖరారు చేయడానికి చేయాల్సిన మిగిలిన పనిని మంత్రులు గుర్తించారు. 2023 నాటికి ఆహార, వ్యవసాయ వాణిజ్య అంశాలపై చర్చలు పెంచాలని, వ్యవసాయ వర్కింగ్ గ్రూపులు, సంబంధిత సబ్ గ్రూపుల ద్వారా ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించడానికి కృషిని కొనసాగించాలని మంత్రులు నిర్ణయించారు. .

ట్రేడ్ పాలసీ ఫోరం కింద సర్వీసెస్ వర్కింగ్ గ్రూప్ నిర్మాణాత్మక నిమగ్నతను మంత్రులు గుర్తించారు. సేవా రంగాలలో పరస్పర ప్రయోజనం ఉన్న సమస్యలను వర్కింగ్ గ్రూప్ ద్వారా పరిశీలించడాన్నీ కొనసాగిస్తామని మంత్రులు చెప్పారు.

ఇరు దేశాల మధ్య వృత్తి నిపుణులు, నైపుణ్యం ఉన్న కార్మికులు, విద్యార్థులు, పెట్టుబడిదారులు, వ్యాపార ప్రయాణికుల రాక పోకలు ద్వైపాక్షిక ఆర్థిక , సాంకేతిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఎంతో తోడ్పడుతున్నాయని మంత్రులు పేర్కొన్నారు. వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్ ను పెంచడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను భారత్ గుర్తించింది. నిపుణులు, నైపుణ్యం కలిగిన కార్మికులు, నిపుణులు ,శాస్త్రీయ సిబ్బంది కదలికను సులభతరం చేయాలనే ఉమ్మడి సంకల్పంతో వీసా సమస్యలపై నిశితంగా పర్యవేక్షించడం కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి.

సామాజిక భద్రత సంపూర్ణతా ఒప్పందం పై జరుగుతున్న చర్చలను మంత్రులు ప్రస్తావిస్తూ, భారత్రీత దేశం నుండి అదనపు సమాచారాన్ని అందుకొన్న తర్వాత భవిష్యత్తు ఒప్పందానికి ఒక బలమైన ఆధారాన్ని ఏర్పరచడానికి చర్చల ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ విషయంలో సత్వర ఫలితాలను సాధించడానికి పనిని తీవ్రతరం చేయడానికి మంత్రులు మద్దతు ప్రకటించారు.

రెండు దేశాల లోనూ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కీలక పాత్రను గుర్తించిన మంత్రులు, ఆర్థిక వృద్ధి,ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే డిజిటల్ వాణిజ్యానికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. డిజిటల్ వాణిజ్యంపై ప్రభావం చూపే విధానాలపై టిపిఎఫ్ ,ఐసిటి వర్కింగ్ గ్రూప్ ద్వారా నిమగ్నతను పెంచడానికి వారు అంగీకరించారు.

ఇరు దేశాల మధ్య వృత్తి సేవల్లో వాణిజ్యాన్ని పెంపొందించే అవకాశాలను మంత్రులు గుర్తించారు. వృత్తిపరమైన సేవలలో అర్హతలను గుర్తించడానికి బాగా పనిచేసే మార్గాలు ,రెండు దేశాల వృత్తిపరమైన సంస్థల మధ్య లోతైన సంభాషణ ఈ వృద్ధిని సులభతరం చేయగలవని వారు అంగీకరించారు. వృత్తిపరమైన సేవలలో వాణిజ్యాన్ని మరింత పెంచడానికి విజ్ఞానం మార్పిడి, సామర్థ్య పెంపు, అర్హతల గుర్తింపుపై చర్చలలో పాల్గొనడానికి నియంత్రణ సంస్థలను ప్రోత్సహించాలని కూడా అభిప్రాయపడ్డారు.

ఫిన్ టెక్ రంగంలో మరింత సహకారం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాన్ని ఇంకా విస్తరించడానికి దోహదం చేస్తుందని, ఈ రంగంలో భాగస్వామ్యం కొనసాగించాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. వాణిజ్య సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎలక్ట్రానిక్ చెల్లింపు సేవల ప్రాముఖ్యతను కూడా వారు చర్చించారు ఈ రంగం లో నిమగ్నతను కొనసాగించాలనే తమ ఉద్దేశాన్ని రెండు పక్షాలు వ్యక్తం చేశాయి.

ఆరోగ్య అత్యవసర పరిస్థితులకు సమర్థవంతమైన ప్రతిస్పందనలను పెంపొందించడంలో స్థితిస్థాపకత కలిగిన సరఫరా గొలుసుల ప్రత్యేక ప్రాముఖ్యతపై పరస్పర ఆసక్తిని మంత్రులు వ్యక్తంచేశారు. ఆరోగ్య అత్యవసర సమయాల్లో సంరక్షణను కొనసాగించడంలో భాగంగా డిజిటల్ ఆరోగ్యం, ముఖ్యంగా టెలిమెడిసిన్ సేవల సామర్థ్యంపై భారతదేశం ఆసక్తిని మంత్రి గోయల్ ప్రముఖంగా ప్రస్తావించారు.

స్థితిస్థాపక వాణిజ్యంపై కొత్త టి పి ఎఫ్ వర్కింగ్ గ్రూపు ఏర్పాటు

యుఎస్–ఇండియా వాణిజ్య సంబంధాలను మరింత లోతుగా, విస్తృతం చేయాలనే ఉమ్మడి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తూ, మంత్రులు స్థితిస్థాపక వాణిజ్యంపై కొత్త టిపిఎఫ్ వర్కింగ్ గ్రూపును ప్రారంభించారు. ఈ కొత్త వర్కింగ్ గ్రూప్ వాణిజ్య సంబంధాల స్థితిస్థాపకత, సుస్థిరతను పెంపొందించే అనేక అంశాలపై ద్వైపాక్షిక సంభాషణలను మరింత సమగ్రంగా జరపడానికి అధికారులకు వీలు కల్పిస్తుంది, తద్వారా ప్రస్తుత ,భవిష్యత్ ప్రపంచ సవాళ్లను మరింత మెరుగ్గా ఎదుర్కోగలుగుతుంది.

తదుపరి టిపిఎఫ్ మంత్రుల సమావేశానికి ముందు, స్థితిస్థాపక వాణిజ్య వర్కింగ్ గ్రూప్ ప్రారంభంలో ఈ క్రింది రంగాలపై దృష్టి పెడుతుందని మంత్రులు గుర్తించారు:

×మన్నికైన , స్థిరమైన సరఫరా గొలుసుల నిర్మాణానికి సంబంధించిన వాణిజ్య సౌలభ్యంపై లోతైన నిమగ్నత. కస్టమ్స్ విధానాల డిజిటలైజేషన్ తో సహా రాబోయే నెలల్లో వాణిజ్య సౌలభ్యంపై అంకితభావంతో కూడిన వర్కింగ్ సెషన్ కోసం ప్రణాళికలను మంత్రులు స్వాగతించారు.భవిష్యత్తు సహకారం కోసం అదనపు రంగాలను కూడా అధికారులు గుర్తిస్తారు.

వాణిజ్య సంబంధాలు దాని పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం ప్రారంభించడానికి నిర్దిష్ట వాణిజ్య ఫలితాలను గుర్తించడానికి వ్యక్తిగతంగా లేదా వర్చువల్ గా త్రైమాసికంగా తిరిగి సమావేశమవ్వాలని టిపిఎఫ్ వర్కింగ్ గ్రూపులను ఆదేశించడం ద్వారా మంత్రులు సమావేశాన్ని ముగించారు. 2023 మధ్య నాటికి ఇంటర్ సెషన్ టిపిఎఫ్ సమావేశాన్ని నిర్వహించాలని సీనియర్ అధికారులను ఆదేశించారు అలాగే 2023 చివరి నాటికి మంత్రుల స్థాయిలో టిపిఎఫ్ ను తిరిగి సమావేశపరచడానికి అంగీకరించారు.

జగన్ సామాజిక న్యాయం సంక్షేమ పాలనపై ప్రచారం

– వైసిపి ఎస్సి స్టేట్ నాయకులు గట్టం నాగేశ్వరావు



విశాఖపట్టణం జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); విశాఖపట్నం బీచ్ రోడ్ లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ వైర్ పర్సన్ శ్రీమతి గట్టం కస్తూరిబాయ్ భర్త వైసిపి ఎస్సి స్టేట్ నాయకులు గట్టం నాగేశ్వరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు జరుగుతున్న సామాజిక న్యాయం అంశం మరియు సంక్షేమ పాలనపై ప్రచారం చేయాల్సిన బాధ్యత బడుగు బలహీన వర్గాల పై ఉన్నదని నాగేశ్వరావు గారు వేణుమాధవ్ తో అన్నారు ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ నాగేశ్వరావును ఘనంగా సన్మానించి భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు చట్టసభల్లో పెరిగే విధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అడుగులు వేస్తుందని నాగేశ్వరావు గారితో వేణుమాధవ్ తెలియజేశారు

ఈ నెల 18 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలు

మెదక్, జనవరి 13 (నేటినిజం ప్రతినిధి):ఈ నెల 18 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చక్కటి ప్రణాళికతో ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించవలసినదిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మండల ప్రత్యేకాధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కంటి వెలుగు నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 31 వరకు ప్రతి మండలంలో 5 నుండి 6 శిబిరాలు ఏర్పాటు చేయనున్నామని , ఇట్టి శిబిరాల నిర్వహణపై ముందస్తుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. శిబిరాల నిర్వహణ భాధ

ఎన్‌హెచ్‌ఎం సంబంధించిన మిషన్ స్టీరింగ్ గ్రూప్ 8వ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ మన్సుఖ్ మాండవియా

న్యూఢిల్లీ, జనవరి 13:"కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర విధానంలో మొదటిసారిగా అభివృద్ధి అజెండాతో ఆరోగ్యం అనుసంధానించబడింది. మహమ్మారి కాలం మన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు మరియు డెలివరీ వ్యవస్థలను బలోపేతం చేయడానికి అవకాశాన్ని అందించింది. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) యొక్క మిషన్ స్టీరింగ్ గ్రూప్ (ఎంఎన్‌జి) ఎనిమిదవ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ విషయాన్ని తెలిపారు.

కేంద్ర గృహ ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర జల్ శక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్, కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్, ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మరియు నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎంఎన్‌జీ అనేది ఎన్‌హెచ్‌ఎం యొక్క అపెక్స్ డెసిషన్ మేకింగ్ బాడీ. ఇది మిషన్ కింద విధానాలు మరియు ప్రోగ్రామ్ అమలుపై నిర్ణయాలు తీసుకుంటుంది. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఆయుష్ పాఠశాల విద్య ఉ అక్షరాస్యతతో సహా భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు మరియు డబ్ల్యుసిడి, గిరిజన వ్యవహారాలు, ఆర్థిక ఉ వ్యయం, పంచాయతీ రాజ్‌లోని సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య కార్యదర్శులు మరియు ప్రముఖ ప్రజారోగ్య నిపుణులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద సాధించిన విజయాల గురించి డాక్టర్ మాండవ్య మాట్లాడుతూ "డిసెంబర్ 31, 2022 నాటికి 1.50 లక్షల ఆయుష్మాన్ భారత్- హెల్త్ ఉ వెల్నెస్ సెంటర్ల (ఏబి-హెచ్‌డబ్ల్యుసి) లక్ష్యాన్ని అధిగమించి 1.54 లక్షలకు పైగా ఉప ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూపాంతరం చెందాయి. నేషనల్ హెల్త్ పాలసీ 2017 (ఎన్‌హెచ్‌పి 2017) విధానంతో సమకాలీకరించబడి. ఏబి-హెచ్‌డబ్ల్యుసిలు కమ్యూనిటీలకు దగ్గరగా సమగ్రమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నాయి. 12 ఆరోగ్య సేవల ప్యాకేజీలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. హెచ్‌డబ్ల్యుసిలలో 135 కోట్లకు పైగా సందర్శనలవ సమోదయ్యాయని ఆయన అన్నారు.

గ్లోబల్ హెల్త్‌కేర్ సిస్టమ్‌లను మరియు వాటి ఉత్తమ పద్ధతులను మనం అర్థం చేసుకోవలసి ఉండగా "భారతదేశం తన స్వంత ఆరోగ్య సంరక్షణ సమూనాను కలిగి ఉంటుంది, ఇది దాని ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది మరియు స్థానిక బలాలు మరియు సవాళ్లకు అనుకూలీకరించబడుతుంది" అని డాక్టర్ మాండవ్య చెప్పారు. అంత్యోదయ తత్వశాస్త్రంతో ముందుకు సాగుతూ, దేశంలోని ప్రతి మూలలో ఉన్న ప్రతి వ్యక్తికి సరసమైన, అందుబాటులో మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదని ఆయన నొక్కి చెప్పారు.

మారుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలకు ప్రతిస్పందించడానికి ప్రోగ్రామ్ రూపకల్పనలో మార్పును కలిగి ఉన్న ఎన్‌హెచ్‌ఎం ద్వారా స్వీకరించబడిన 'హోలిస్టిక్ అప్రోచ్' గురించి ఎంఎన్‌జికి తెలియజేయబడింది. ఇది సంతృప్త విధానంతో పనిచేయడం; ఇంక్రిమెంటల్ నుండి సమగ్ర విధానానికి మారడం (ఆయుష్, తృతీయ సంరక్షణ ఉ విస్తరించిన ప్యాకేజీ); డయాగ్నోస్టిక్స్, డ్రగ్స్ ఉ ఏఐ ద్వారా స్వీయ రిలయన్స్‌ను పెంపొందించడం; నేషనల్ డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్ మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉ స్థితిస్థాపకంగా ఉండే ఆరోగ్య వ్యవస్థలను సృష్టించడం; మరియు ఎండిజీల నుండి ఎస్‌డిజీలకు మారడం వంటివి ఇందులో ఉన్నాయి.

ఎన్‌హెచ్‌ఎం యొక్క 8వ ఎంఎన్‌జీ, ఎంఎన్‌జీ గత సమావేశంలోని వివిధ ఎజెండా అంశాలను చర్చించింది. ఎంఎన్‌జీ యొక్క 7వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ చర్చించబడింది మరియు ఆరోగ్యానికి సంబంధించిన అన్ని అంశాలను కలిగి ఉన్న మరియు సమాజంపై చెప్పుకోదగ్గ స్థాయిలో మరియు ప్రభావం చూపే సంతృప్త మరియు సంపూర్ణమైన విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. నిక్షయ్ మిత్ర చొరవ కింద పురోగతిని ప్రశంసిస్తూ 2025 నాటికి టిబి నిర్మూలన లక్ష్యాన్ని చేరుకోవాలనే గౌరవనీయ ప్రధానమంత్రి నిర్దేశానికి అనుగుణంగా 2025 నాటికి టిబిని నిర్మూలించాల్సిన అవసరాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రి నొక్కిచెప్పారు. సమాజంలో సంపూర్ణ ఆరోగ్య దృక్పథం కోసం సూచించే నివారణ మరియు ప్రోత్సాహక ఆరోగ్య విధానం వైపు కృషి చేయాలన్నారు. ప్రతి వైద్య కళాశాల ప్రతిపాదికన 10 ఎబి-హెచ్‌డబ్ల్యూసి లకు మార్గదర్శకత్వం వహించాలనే ప్రతిపాదనపై ఉన్నతాధికారులు చర్చించారు. ఇతర ఎబీ-హెచ్‌డబ్ల్యూసి వౌదల్‌లుగా మారాయి. ఇది ప్రాథమిక రంగంలో నాణ్యమైన సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలకు భరోసా ఇస్తుంది. వీటితో పాటు ఎంఎన్‌జీ జాతీయ ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం గురించి చర్చించింది. అలాగే ఎన్‌హెచ్‌ఎం కింద కొత్త కార్యక్రమాలలో భాగంగా ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి మరియు బలోపేతం చేయడానికి కొత్త సాంకేతికతలను స్వీకరించాల్సిన అవసరాన్ని తెలిపింది.

సభ్య కేంద్రమంత్రులు కేంద్రీకృత కార్యక్రమాలు మరియు రాష్ట్రాలకు అందించిన సహకారం ద్వారా ఎన్‌హెచ్‌ఎం కింద సాధించిన పురోగతిని ప్రశంసించారు. గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన విధానం, మెడికల్ కాలేజీల కింద ఏబి-హెచ్‌డబ్ల్యూసిల సంఖ్యను పెంచడం, పట్టణ ఆరోగ్య రంగంపై మరింత వివరణాత్మక విశ్లేషణ, సకాలంలో సరిపోయే నిధుల కోసం కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అనేక సూచనలు అందించబడ్డాయి.

ఎంఎన్‌జీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రాథమిక, మాధ్యమిక మరియు తృతీయ ఆరోగ్య సంరక్షణ యొక్క మూడు స్థాయిలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ప్రోత్సాహాన్ని అందించడంలో సహాయపడతాయని డాక్టర్ మన్సుఖ్ మాండవియా పేర్కొన్నారు. చేపట్టాల్సిన జోక్యాలపై రోడ్‌మ్యాప్‌కు మార్గనిర్దేశం చేసేందుకు సమావేశం నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ మరియు సలహాలను పరిగణనలోకి తీసుకుంటామని ఆయన తెలిపారు.

టీడీపీతో పొత్తుపై బీజేపీలో చర్చ?

హైదరాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : టీడీపీ తో పొత్తుపై బీజేపీ లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తెలంగాణలో టీడీపీతో పొత్తు ఉండబోదని బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి తేల్చిచెప్పారు. బీజేపీ, టీడీపీ పొత్తులపై తరుణ్ ఛుగ్ ఎలాంటి ప్రకటన చేయలేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ప్రకటించారు. బీఆర్ఎస్ ?ను ఇంటికి పంపేందుకు.. బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావడంతో పాటు 12 లోక్‌సభ స్థానాల్లో కాషాయజెండా ఎగురువేయాలని బీజేపీ నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయడంతోపాటు చేరికలను వేగవంతం చేయాలని అధిష్ఠానం భావిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి చాలామంది కీలక నేతలు పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నారు. వైఎస్సార్టీపీ బలపడితే బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు దెబ్బపడుతుందని బీజేపీ అంచనా వేస్తోంది. అందుకే షర్మిలకు అండగా నిలవాలని బీజేపీ నేతలు భావిస్తున్నారు.రాష్ట్ర బీజేపీ నేతలు టీడీపీతో పొత్తు ప్రసక్తే లేదని చాలా స్పష్టంగా చెబుతున్నారు. అయితే తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జీ తరుణ్ ఛుగ్ మాత్రం వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకోవాలా వద్దా అనే అంశంపై ఆలోచిస్తున్నామన్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపైనే ప్రస్తుతం దృష్టి సారించామని, ఫిబ్రవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 11 వేల సభలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. 9 వేల శక్తి కేంద్రాలతోపాటు మరో మూడు వేల ప్రాంతాల్లో ఈ సభలు ఉంటాయన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే సభలకు కేంద్ర మంత్రులు హాజరవుతారన్న తరుణ్ ఛుగ్.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మరిన్ని పర్యటనలు కూడా ఉంటాయని చెప్పారు.

తెలంగాణ గిరిజన రిజర్వేషన్లపై కేంద్రం కుట్రలు మానుకోవాలి

- ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో గిరిజన రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 33ను నిలిపివేయాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ల వెనకాల కేంద్ర ప్రభుత్వం హస్తం ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంపై కుట్రల్లో భాగంగా గిరిజనులను మరోసారి కేంద్రం మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెరిగిన జనాభాకు అనుగుణంగా తెలంగాణలో గిరిజనులకు ప్రస్తుతం ఉన్న 6శాతం నుండి 9శాతానికి రిజర్వేషన్లు పెంచవచ్చుంటూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన చెల్లప్ప కమిషన్ సూచించిందని తెలిపారు. గిరిజన పక్షపాతి, గిరిజన బంధు అయినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులపై ప్రేమతో అదనంగా మరో శాతం కలిపి గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు ఇస్తూ 2017లో రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపిందని వివరించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను అమలుపరచకుండా మొద్దు నిద్ర పోతుందని దుయ్యబట్టారు. ఈ రిజర్వేషన్ అమలును ఆపడం కోసం సంబంధం లేని వ్యక్తుల ద్వారా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయిస్తూ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. గిరిజనులపై చూపిస్తున్న వివక్షలను, కుట్రలను దేశం మొత్తం వివరించడానికి త్వరలో అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తామని ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

అభాగ్యులకు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆపన్నహస్తం

మహబూబ్ నగర్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలో నిరుపేద ఒంటరి మహిళలు, వలస కూలీలు, నిస్సాహేతాస్థితిలో ఉన్న వారిని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ గుర్తించింది. మానవసేవయే మాధవసేవ! అన్న నానుడి తో వారికి ఆపన్న హస్తాన్ని అందించింది. ఇక్కడ మతిస్థిమితం లేని పిల్లలు, పెద్దవారు అయిదుగురు ఉన్నారు వాళ్లకు తినడానికి తిండి, వేసుకోవడానికి బట్ట లేదు.

బాలమణి అనే ఒక వితంతువు, ఐదు మంది పిల్లలని పోషించుకోవడం కోసం ఆమె భిక్షాటన చేస్తూ ఒక చిన్న రేకుల షెడ్డులో ఉంటుంది. దస్తగిరి అనే ఒక 30 ఏళ్ల యువకుడు పుట్టినప్పటి నుండి మతిస్థిమితం లేదు. యుగంధర్ అనే పదేళ్ల అబ్బాయికి కూడా మతిస్థిమితం లేదు వీళ్ళు మగ పిల్లలు ఎలాగో అలాగా ఉండేస్తున్నారు. కానీ మతిస్థిమితం లేని ఆడపిల్లల పరిస్థితి చెప్పలేనటువంటి దుస్థితిలో ఉంది, అందుకని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మేము వీళ్ళని గుర్తించడం జరిగింది. ఒక్క మాట కూడా పలకరించే దిక్కు లేక, ఆదరణ లేక, ఆత్మహత్యలు చేసుకోవడానికి వెళుతున్నటువంటి ఈ మూడు కుటుంబాలని ఆదరించడం మన బాధ్యత. మరి వారికి బట్టలలు పంపిణీ చేయడం జరిగింది. ఈ బట్టలు మాకు కేరళ నుంచి ముస్తఫా ఫౌండేషన్ వాళ్లు ఈ బట్టలు కేరళ నుంచి పంపించారు. వాళ్ల సహాయార్థం ఈరోజు వీళ్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క నాలుగు కుటుంబాలు జీవించడానికి, వాళ్ళ పిల్లలు బ్రతికి ఉండాలన్న, చదువుకోవాలన్న, ఆరోగ్యంగా ఉండాలన్న, దాతలు ముందుకు వచ్చి, మీకు చేతనైన సహాయం చేసి, వారి యొక్క జీవితాన్ని నిలపాలని ఆశిస్తున్నాట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ డా''ఎన్. నరోజనమ్మ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో శిరిశాల నర్సింహులు, అడ్వైజర్ శ్రీరామ్ కుమార్ గారు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి : మంత్రి హరీష్ రావు

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వాన సన్నాహక సమావేశం జరిగింది. పట్టణ శివార్లలోని మామిడి తోటలో జరిగిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చాయి. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ? మహానేత కేసీఆర్ అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి ప్రజల చిరకాల వాంఛ అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. అలాగే, అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రజా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రం చిరునామాగా మారిందని వివరించారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత మొట్టమొదట జరుగుతున్న ఈ సభ చారిత్రాత్మకమైనదని, దేశ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఖమ్మం సభను దిగ్విజయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ వ్యవసాయక అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్, కేరళ, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు విజయన్, భగవంత్ సింగ్ మాన్, అరవింద్ కేజ్రీవాల్, ఎస్పీ అధినేత,ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొని దిశానిర్దేశం చేసే ఈ బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రావలసిందిగా హరీష్ రావు కోరారు.

స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబురాలను మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు బాంధవుడు కేసీఆర్ చిత్రపటాలకు మంత్రితో పాటు ఎంపీ లు రవిచంద్ర, నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ రాజేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు పూలతో అభిషేకం చేశారు. మహిళలు వేసిన రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలను వీక్షించారు, భోగి మంట వేశారు. చిన్నారులకు రేగు పండ్లు, పూలు, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల్ శేషగిరి రావు, మునిసిపల్ ఛైర్మన్ మహేష్, వైస్ ఛైర్మన్ నుజల రాణి,బీఆర్ఎస్ నాయకులు సర్దార్ పుట్టం పురుషోత్తం, గుండ్లపల్లి శేషగిరిరావు, జల్లెల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు.....

!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి,జనవరి 13 (నేటి నిజం ప్రతినిధి) భోగి, సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య భగవానుని గమనాన్ని బట్టి వచ్చే సంక్రాంతి పండుగ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని పేర్కొన్నారు.

కాలగమనంలో వచ్చే మంచి మార్పుకి సంకేతంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటామని అన్నారు.సంక్రాంతి మూడు రోజుల పండగని భోగి ,సంక్రాంతి, కనుమగా జరుపుకునే ప్రత్యేకత ఈ పండగదని అన్నారు.సూర్యనారాయణుడి కృపతో జిల్లా పాడిపంటలతో విలసిల్లుతూ, ప్రజల ందరూ భోగ భాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ కోరారు.

జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండగ జరుపుకోవాలని, అందరి ముంగిళ్ళలో సంక్రాంతి శోభ వెల్లివిరియాలని, సంక్రాంతి అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి శోభ

ఖమ్మం, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): సంక్రాంతి పండుగ సంబరాలతో "స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో" పరవశించింది. ప్రకృతికి అనుసంధానంగా వివిధ రకాల సంబరాల మేడవింపుగా "స్మార్ట్ కిడ్జ్" పాఠశాలలో చిన్నారులు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి స్వాగతం పలుకుతూ, భోగి మంటలు వేసి భోగి పాటలు పాడుతూ చిన్నారులు అలరించారు.రంగురంగుల ముగ్గులతో రంగవల్లులతో పాఠశాల ప్రాంగణమంతా ముస్తాబుగా తయారుచేసి చిన్నారులు వివిధ రకాల వేషాధారణలతో నూతన వస్త్రాలను ధరించి పాడిపంటలు రైతు వేషాధారణలో గోమాతలను ప్రదర్శిస్తూ, చేలో ధాన్యం రాశులను ప్రదర్శిస్తూ, ఎడ్ల బండి పై పంటను ఇంటికి తీసుకొచ్చే సమూనా చిత్రాలతో విద్యార్థులు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, వివిధ రకాల పంటకాలను ప్రదర్శిస్తూ చిన్నారులు ఒకరిని ఒకరు తినిపించుకుంటూ, తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల ప్రాంగణంలో బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండ్లను పోసి ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ ఒక పెద్ద పండుగని రైతుల ఇళ్లల్లో ధన ధాన్యాలతో ఆనందంగా జరుపుకునే సంప్రదాయ పండుగని కుటుంబమంతా సంతోషంగా ఉండాలని అందరూ ప్రార్థనలు చేస్తారని అదే విధంగా పాడిపంటలతో అందరూ సుఖ సౌకర్యాలతో ఆరోగ్య, భాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి ఉపాధ్యాయులు సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోగి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కార్యక్రమము నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగిరెద్దులను ఆడించుట, పతంగులను విద్యార్థులచే ఎగర వేయించుట జరిగినది. . రంగవల్లులు గొబ్బెమ్మలతో కళాశాల ఆవరణమం తా అలంకరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ప్రమోద్ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ అంజయ్య, అధ్యాపక బృందం సంతోష్,భరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేందర్, అశోక్, దేవయ్య, స్వప్న, దీపిక,మంగ, ఉడతల రాము, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

కంటి వెలుగుపై మాక్ డ్రిల్ విజయవంతం....!

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, జనవరి 13(నేటి నిజం ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగుపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ శరత్ తెలిపారు.

కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కంటి వెలుగుకు సంబంధించిన డెమో పరిశీలించారు. ఐదు రకాల టేబుల్లలో ఉండే వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలో అందత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్న, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్న వారికైనా నివారణ మార్గాలకు అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం అందించేలా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడం లక్ష్యంగా వందరోజులు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటుకు గ్రామ పరిధిలోని అధికారులు మండల పరిధిలోని అధికారులు, జిల్లా పరిధిలోని అధికారులు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఏ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందో ముందుగానే సంబంధిత గ్రామ ప్రజలకు తెలిసే విధంగా మూడు రోజుల ముందు నుండి టామ్ టామ్ ద్వారా తెలియ జేయాలని చేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునే విధంగా సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ,ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది ప్రజలను ఆ దిశగా చైతన్యం చేయాలన్నారు. ఉచితంగా మందులు కళ్లద్దాలు అవసరమైన వారికి ఇస్తారన్న విషయం తెలియజేయాలని తెలిపారు.

ప్రజలు వచ్చే ముందు ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకుని రావాలని తెలుపా లన్నారు. అనంత రం కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరికి సమన్వయంతో విజయవ ంతం చేస్తామని కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంబ ంధిత 69 టీమ్లకు కంటి వెలుగు కిట్లను, ఎంవిఐ తో ధ్రువీకరించిన వాహనాలను అధనపు కలెక్టర్ రాజార్షి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ డి.యం.హెచ్.ఓలు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు , డెమో అధికారులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు, పారామెడికల్ ఆప్తమిక్ అసిస్టెంట్లు , డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం..

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా - రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని వేడుకలను నిర్వహించారు.

శనివారం అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు కందలె పరంకుశ చార్యులు వేదమంత్రోత్యాల, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా కళ్యాణి నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ

ఐజేయు కౌన్సిల్ సభ్యులను సన్మానిస్తున్న జర్నలిస్టులు

–జాతీయ కౌన్సిల్ సభ్యులకు ఘన సన్మానం

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన రాచర్ల లక్ష్మీనారాయణ, సయ్యద్ లాయక్ పాషా లకు శుక్రవారం ఘన సన్మానం లభించింది. స్థానిక ఇన్ కేబుల్ కార్యాలయంలో ఇన్ కేబుల్ ఎండి నర్సయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు రాచర్ల లక్ష్మీనారాయణ, లాయక్ పాషా లు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎనలేని సేవలందిస్తున్న అల్లం నారాయణ నేతృత్వంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ తో అనుబంధం ఏర్పడిందన్నారు. ఇటీవల హైదరాబాద్ సమీపంలోని పటాన్ చెరు లో జరిగిన రాష్ట్ర మహాసభలు, జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యలపై పోరాటం, సంక్షేమ ఫలాలు అందేలా పలు నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఐజేయు వ్యవస్థాపక సభ్యులు సురేష్ అకౌరీ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు వినోద్ కోప్లీ, కలకత్తా కు



చెందిన సీనియర్ పాత్రికేయులు సభా నాయక్ ల నేతృత్వంలోని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ సాయి స్థాయిలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం పాటుపడనున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అల్లం నారాయణ నేతృత్వంలో జర్నలిస్టులకు కోట్లాది రూపాయల సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అభినందించారు. భారతదేశానికే తలమానికంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలను అందిస్తుందని గుర్తు చేశారు.

రాబోయే రోజుల్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సంయుక్తంగా జర్నలిస్టుల కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా తమకు అవకాశం కల్పించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు లక్ష్మి నారాయణ, లాయక్ పాషా లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సయ్యద్ తాహేర్ పాషా, రేగుల రాంప్రసాద్,దుర్గం పరశురాం,జిల్లా రమేష్, బూర్ల సందీప్,అబ్బగోని రవీందర్, బండి రజనీకాంత్, బండి శ్రీకాంత్, సంటి రాజేందర్, బండి హరీష్, శ్రీనివాస్ చంద్రమౌళి తదితులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో క్రైమ్ రేట్‌ను పెంచి పోషిస్తున్నారు

– బీజేపీ ఎంపీ అరవింద్

నిజామాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ రాష్ట్రంలో క్రైమ్ రేట్ ను పెంచి పోషిస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళు అనేది సీఎం కేసీఆర్ మాయ అని, దీనిపై గృహ నిర్మాణశాఖ మంత్రి ప్రశాంత్?రెడ్డి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కాళు మొక్కి సీఎంఆర్ఎఫ్ ఇప్పించాల్సిన.. ఖర్మ ఏంటి మంత్రి?... అందుకేనా ప్రజలు ఓట్లేసింది? అంటూ ప్రశ్నించారు.జగిత్యాలలో 40 శాతం రెండు పడక గదులు ఇళ్లు ముస్లింలకు ఇచ్చారని, అసెంబ్లీ పరిధిలో 10 శాతం జనాభా లేని ముస్లింలకు 40 శాతం ఎలా ఇస్తారని అరవింద్ ప్రశ్నించారు. 15 నెలల కాలంలో తన ఫౌండేషన్ నుంచి.. రూ.29 లక్షలు బూత్ లెవల్ కార్యకర్తలకు ఇచ్చానని చెప్పారు. ఇక్కడ చేసేది ఏమీ లేనట్టు బీఆర్ఎస్ పేరుతో దేశంలో తిరుగుతా రంట.. అంటూ ఎద్దేవా చేశారు. మూడేళ్లుగా తెగుళ్ల బారిన పడి పసుపు నాణ్యత పడిపోయిందని, ఫసల్ బీమా పెట్టి ఉంటే రైతులకు ఈ సమయంలో మేలు జరిగేదని ఎంపీ అరవింద్ అన్నారు.

తెలుగింటి సంక్రాంతి పండుగ..లోగిళ్లలో సీరియల్ తారాగణం

విజయవాడ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలుగింటి పండుగ సంక్రాంతి. లోగిళ్లలో ఆడపిల్లలు వేసే ముగ్గులు... వాటిపై అందంగా అలంకరించబడిన గొబ్బిళ్లు... హరిదాసుల కీర్తనలు... కుర్రకారును రంజిపజేసే కోడిపందాలు, గాలి పటాలు... ఎన్నో, ఎన్నెన్నో విశిష్టతలు. సంప్రదాయ వైభవానికి ప్రతీకలన్నట్లుగా ప్రతి ఇంటా సంబరాలు జరుగుతుంటాయి. ఆధునికత పేరిట ఆశలు అంతరిక్షంలో ఉన్నా, మనవైన మూలాలను గుర్తుచేసే సంక్రాంతి వస్తుందంటే సంబరాలు పండుగకు వ ం ం ద ్ ం గ ా న ే ప్రారంభమైపోతుంటాయి. అచ్చ తెలుగు పల్లెల్లో కనిపించే ఈ పండుగ వైభవాన్ని సిటీజనులకు రుచి చూపడానికి స్టార్ మా ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్‌ను కండిపాడు, విజయవాడలో నిర్వహించింది. శుక్రవారం ఉదయం విజయవాడలోని బొమ్మదేవర బాబూరావు ఎస్టేట్, బ్యాంకు కాలనీ ఎదురుగా, కంకిపాడు వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో త్వరలో స్టార్‌మా లో ప్రసారం కానున్న 'బ్రహ్మముడి' సీరియల్ తారాగణం నందడి చేసింది. విజయవాడ వాసులతో పూర్తిగా మమేకమైన 'బ్రహ్మముడి' తారాగణం, వారితో కలిసి రంగవల్లులు వేశారు. గాలి పటాలను ఎగురవేయడమే కాదు, పండుగకు ముందుగానే సంక్రాంతి లక్ష్మి శోభను నగరానికి తీసుకువచ్చారు.బిగ్‌బాస్, కోయిలమ్మ ఫేమ్ మానస్, దీపిక రంగరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సీరియల్‌లో బిగ్‌బాస్ ఫేమ్ హమీదా కూడా ఓ కీలకపాత్రలో నటిస్తుంది. ఈ సీరియల్ జనవరి24వ తేదీ నుంచి ప్రతి రోజూ 7.30 గంటలకు సోమవారం నుంచి శనివారం వరకూ ప్రసారం కానుంది. ఈ సందర్భంగా వర్ధమాన నటుడు శ్రీకర్ మాట్లాడుతూ సంపన్నులైన దుగ్గిరాల కుటుంబానికి ముగ్గురు వారసులు. పెద్దవాడు రాజ్యవర్ధన్. తాను చేసే పని ఏదైనా సరే ఓ స్టేటస్ ఉండటం మాత్రమే కాదు, పర్‌ఫెక్ట్‌గా చేయాలని కోరుకుంటాడు. కానీ అతనికి తాను చేసుకునే అమ్మాయి మంచి ముత్యం లాంటిది కావాలనేది కోరిక. రెండోవాడు రాహుల్. ప్లేబాయ్ . మూడోవాడు కళ్యాణ్. కవితాలోకంలో విహరిస్తుంటాడు. ఈ కుటుంబానికి తన కూతుళ్లను కోడళు గా చేయాలని తలిచే ఓ మధ్యతరగతి తల్లి ప్రయత్నాలు, ఆ క్రమంలో చోటు చేసుకునే సంఘటనల సమాహారం 'బ్రహ్మముడి'. ఉత్కంఠత రేపే కథనం, భావోద్వేగాలను తట్టి లేపే సంభాషణలతో ఈ సీరియల్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

సమాజంలో జరిగే అగైత్యాల నివారణకు, ఆత్మరక్షణకు కరాటే విద్య–డి.ఎస్.పి నాగేంద్ర చారి

–డి.ఎస్.పి చేతుల మీదుగా కరాటే బెల్టుల ప్రధానం

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): సమాజంలో జరిగే అఘాయిత్యాల నివారణకు, ఆత్మరక్షణ విద్య కరాటే ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి అన్నారు.ఒకినవ స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ పట్టణం బింగి మహేష్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరాటే బెల్టులు, సర్టిఫికెట్లను వేములవాడ కార్యక్రమానికి డి.ఎస్.పి నాగేంద్ర చారి, సీఐ వెంకటేష్, జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కొండ దేవయ్య చేతుల మీదుగా కరాటే క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ నాగేంద్ర చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ కరాటే శిక్షణ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తమ ఆత్మ రక్షణకై ఆరోగ్య రక్షణకై నేర్చుకోవాలని అన్నారు.

కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ గత కొన్ని సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులను చేశారని అభినందించారు. కొండ దేవయ్య మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధకళా అని ఈ విద్య నేర్చుకోవడం ద్వారా శరీరంకంగా, మానసికంగా ఎంతో దృఢత్వం అలవాటు పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజిరెడ్డి, కౌన్సిలర్లు బింగి మహేష్, సిరిగిరి చందు, జోగం శంకర్, మారం కుమార్, ఇప్పపుల అజయ్, నరాల శేఖర్, కొండపావని నరసయ్య, జడల లక్ష్మి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్ రెడ్డి, కరాటే మాస్టర్లు నాంపల్లి విజయ్, సుద్దాల శ్రీనివాస్, అవధూత రజినీకాంత్, కూరగాయల శ్రీనివాస్, రాజశేఖర్, అను గుల వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా నకిరేకల్ బీఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ, జనవరి 13: జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలోని రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు.

0పార్టీలో చేరిన వారిలో శివగల స్వామి, నల్ల యాదయ్య, చిన్నపాక సురేశ్, పుట్టల దానయ్య, చిన్నపాక విజయ్, నల్ల కిష్టయ్య, చిన్న లచ్చి కృష్ణ స్వామి, నరేశ్, బిక్షమయ్య మహేశ్, వీర్లపల్లి ప్రవీణ్, శివగల నరేశ్, నల్ల జనార్దన్ రాజరత్నం, నరేందర్, భాన్కర్, శంకర్, యాదయ్య రామచంద్రం తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో గురువారం మద్దూరి మల్లయ్య మృతి చెందాడు. మృతుడు నివాసానికి శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆయన వెంట స్థానిక సర్పంచ్ స్వయం ప్రభసత్తయ్య ,సుధాకర్ ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు

రాజన్న సిరిసిల్ల, జనవరి 13: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం లోని మహా లింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను అధికారులు గౌరవ కౌన్సిలర్లు నాయకులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ బాబు కృషి వల్ల మంజూరైన 91 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ పెదింటి మధ్యతరగతి కుటుంబాలు ప్రతి ఇంటికి ఆడపిల్ల పెళ్లి చేయడం కష్టమని ఆడపిల్ల పెళ్లి సమయంలో వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్న మంచి మనసుతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను రూపకల్పన చేసి ఇంటి మేనమామ కట్నం గా అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ 100116 రూపాయల అందిస్తున్నారని మహిళల సంక్షేమం వారి ఆర్థిక అభ్యున్నతి కోసం వారి పేరు పైన శ్రీనిధి రుణాలు మరెన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చారని మరి మన నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు తొందరగా అందేందుకు ఎమ్మెల్యే రమేష్ బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని కళ్యాణ లక్ష్మి కాని షాదీ ముబారక్ గాని సీఎం రిలీఫ్ ఫండ్ కానీ మరి ఏ ఇతర సంక్షేమం అభివృద్ధి ఫలాల కోసం అప్లై చేసిన దరఖాస్తులను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేందుకు అహర్నిశలు వారు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే రమేష్ సహకారం వల్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సాంక్షన్ ఇవ్వడం వల్లే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సారధ్యంలో వేములవాడ పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే కృషితో తిప్పాపూర్ లో వంద పడకల ఏరియా ఆసుపత్రి ని కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేద ప్రజల మధ్య తరగతి ప్రజలు వేములవాడ పట్టణ ప్రజలే కాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రిలో మొన్నటికి మొన్న డయాలసిస్ సెంటర్ను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వైద్య విద్య సంక్షేమం అభివృద్ధి పనులు ప్రతి గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో మంజూరైన టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 20 కోట్ల రూపాయలతో దాదాపు అన్ని వార్డ్ ల లో అభివృద్ధి పనులు చేస్తున్నామని రానున్న రోజుల్లో కూడా ప్రతి గడపగడపకు సిసి రోడ్లు నిర్మిస్తామని ఈ సందర్భంగా టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ ఏర్పడి జాతీయ రాజకీయాలకు వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి మహిళలు ప్రజల యొక్క ఆశీర్వాదం ఉండాలని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల తరపున గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కేటీఆర్ కి ఎమ్మెల్యే రమేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజిరెడ్డి రెడ్డి , పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు కౌన్సిలర్లు బింగి మహేష్, సిరిగిరి చందు, నరాల శేఖర్, ఇపపుల అజయ్, జోగం శంకర్, మారం కుమార్, గోలి మహేష్, కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబు న్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మొహమ్మద్ బి ఆర్ఎన్ నాయకులు రాజు, కొండ నరసయ్య, జడల శ్రీనివాస్, నీలం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్న ఆర్ఈసీ

న్యూఢిల్లీ, జనవరి 13:మధ్యప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 నేపథ్యంలో ఆర్ఈసీ లిమిటెడ్ సంస్థ వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. త్వరలో అందుబాటులోకి రానున్న సరణి మరియు అమర్‌కంటక్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లు, సిస్టమ్ మెరుగుదల పనులు, టెక్నాలజీ ఆధునికీకరణ, రినోవేషన్ ఆధునీకరణ మొదలైన వాటి కోసం ఎంపీ పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఎం.పి.పి.ఎం.సి.ఎల్) సంస్థకు రూ.15,086 కోట్ల ఆర్థిక సహాయం అందించడానికి గాను మొదటి అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రెవా అల్ట్రా మెగా సోలార్ లిమిటెడ్ (ఆర్.యు.ఎం.ఎన్.ఎల్)తో రెండవ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆర్ఈసీ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు మరియు/లేదా విద్యుత్ తరలింపుతో సహా వివిధ సంబంధిత మౌలిక సదుపాయాల అభివృద్ధిని కవర్ చేసే పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయంగా రూ.1,000 కోట్లను అందజేయనుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఆర్.యు.ఎం.ఎస్.ఎల్. సంస్థను కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎం.ఎన్.ఆర్.ఇ) సోలార్ పవర్ పార్క్ డెవలపర్ (ఎస్పీపీడీ)గా నియమించింది. ఈ ప్రాజెక్ట్ మధ్యప్రదేశ్ యొక్క పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను సాధించడానికి కీలకంగా ఉండనుంది.

కబడ్డీ.. కబడ్డీ.. మంత్రి ఎర్రబెల్లి కూత..

పాలకుర్తి , జనవరి 13:తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం వావిలాల గ్రామంలో మూడు రోజులపాటు జరిగే జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అంతే ముఖ్యమని అన్నారు. పోటీల్లో గెలుపు, ఓటమిలు సహజమని అన్నారు. ఓడిపోతే బాధ పడకుండా ఛాలెంజ్ గా తీసుకుని ఆడాలని సూచించారు. సీఎం కేసీఆర్ క్రీడలను ప్రోత్సహించేందుకు గాను ప్రతి గ్రామంలో ఎకరం స్థలం కేటాయించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు.

తాను గతంలో కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ ఆటల్లో కెప్టెన్ గా ఉండేవాడినని, అప్పట్లో వాలీబాల్ జిల్లా స్థాయి అధ్యక్షుడుగా , ప్రధాన కార్యదర్శిగా కడియం శ్రీహరి ఉన్నామని గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వల్మిడి గుట్ట మీద 3500 ఏళ్ల కింద వాల్మీకి రామాయణం రాశారని, వల్మిడినీ రూ.20 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. పురాతన కట్టడాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం కబడ్డీ పోటీలో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్, సర్పంచ్ గంట పద్మాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

151 స్థానాల్లో ఉన్న వైసీపీకి తేడా వస్తే.. తలెత్తుకోలేని పరిస్థితి

–పవన్ ను ఏమి అన్న మనకే బొక్క: నానీ వ్యాఖ్యలపై వైసీపీ గుసగుస!

అమరావతి జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మాజీ మంత్రి పేర్ని నాని.. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన 'యువశక్తి' సభలో ఆయ న చేసిన వ్యాఖ్యలపై కౌంటర్లు ఇచ్చారు. సరే.. రాజకీయంగా ఒకరు వ్యాఖ్యలు చేయడం.. మరొకరు కౌంటర్లు ఇవ్వడం కామనే కదా! కానీ ఎన్ని కౌంటర్లు ఇచ్చినా.. తన స్వపక్షాన్ని ఇబ్బందుల్లోకి నెట్టే పరిస్థితి లేకుండా చూసుకోవాల్సిన అవసరం పార్టీ నాయకులకు ఉంటుంది.కానీ ఈ విషయంలో పేర్ని నాని ఒకింత వైసీపీని అడ్డంగా బుక్ చేసేలా వ్యవహరించారని.. సొంత పార్టీ నాయకులే చెబుతున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని.. శ్రీకాకుళం జిల్లా కొన్ని దశాబ్దాలుగా వెనుకబడి పో యిందని. పవన్ అన్నారు. విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో సాధించింది ఏమీలేదని అన్నారు. అయితే.. దీనికి కౌంటర్గా పేర్ని నాని మాట్లాడుతూ.. 8 ఏళ్లపాటు మోడీతో చెట్టాపట్టాలేసుకుని తిరిగినప్పుడు.. చంద్రబాబుతో కలిసి ఉన్నప్పుడు ఇవి గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు."అప్పుడు నువ్వు ఏం పీకావ్?" అని పేర్ని ప్రశ్నించారు. అయితే.. ఎన్నికల ముందు.. ఇలాంటి కామెంట్లు సొంత పార్టీని ఇరకాటంలోకి నెట్టేవేనని అంటున్నారు వైసీపీ నాయకులు.ఎందుకంటే.. వారి వల్ల కాలేదనే వైసీపీకి ప్రజలు ల్యాండ్ స్లైడ్ విక్టరీని కట్టబెట్టారు. మరి గత మూడున్నరేళ్లుగా కేంద్రంతో కలిసి ఉంటన్నా రు. కేంద్రం అడిగిన రాజ్యసభ సీట్లు ఇస్తున్నారు. వారు చెప్పినట్టు చెత్తపై పన్నేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ధరలు పెంచారు.మరి ఇన్ని చేస్తూ..కేంద్రం నుంచి పోలవరానికి పెంచిన అంచనాల మేరకు 57 వేల కోట్లకు నిధులను ఒప్పించారా? కనీసం.. హోదాపై ఒక్కమాట చెప్పించగలిగా రా? కడప ఉక్కు నిర్మాణం విశాఖ మెట్రో విశాఖ రైల్వే జోన్ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలి గారా? అని వైసీపీ నాయకులే ప్రశ్నించుకుంటు న్నారు. అంతేకాదు.. ఇప్పుడు ఈ అంశాలకు ప్రజల్లోకి చర్చకు వస్తే.. పవన్ కు జరిగే నష్టం పెద్దగా ఉండదని అంటున్నారు.

IN THE COURT OF HON'BLE X ADDI CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD
O.P.NO.183 OF 2022
BETWEEN:
Shahjahan Khatoon and Others.
...Petitioner
AND
Kuruva Ramanjaneyulu and Others.
....Respondent
To,
1.Kuruva Ramanjaneyulu, S/o. Kuruva Linganna, Occ:Owner of Crime Vehicle, R/o.P.no. 30, S/P, Sri Sai Nagar, Turkayamjal, Hayath Nagar, R.R.Dist....
R1
2. S. Venkatesh, S/o.S. Ramulu, Occ: Driver of Crime Vehicle R/o. D.No. 10-1-199/ 1A, Lingoji Guda, Bhagyanagar Colony, Saroor Nagar, R.R.Dist.
...R3
Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **9-2-2023.** at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
Saidabad , Hyderabad.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.